TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

ఎడిటర్ పి. రాజేష్ — తెలుగు దినపత్రిక


Published from Hyderabad, Rangareddy, Nalgonda, Mahabubnagar, Khammam | సంపుటి : 2 | సంచిక : 79 | పేజీలు : 8 | ఆదివారం 18 ఆగస్టు 2024 | వెల : 4/-

రిపోర్టర్లు కావలెను...

తెలంగాణ రాష్టంలో తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను..

తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక నెట్వర్క్ ఇంచార్జ్
పి.వెంకటేష్
9949360937,9100900931

# గులాబీలో ఆపరేషన్?



- కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ మధ్య టామ్ అండ్ జెర్రీ హోరాహోరీగా పోరాటం
- సీఎం రేవంత్‌రెడ్డి ఆపరేషన్ ఆకర్ష్ 2.0 ప్రారంభించేందుకు కసరత్తు
- బీఆర్ఎస్‌కు ప్రతిపక్ష హోదా లేకుండా చేయాలనే ఏకైక టార్గెట్‌తో ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టిన కాంగ్రెస్?
- ఎమ్మెల్యేలు జారిపోకుండా చూసుకునే బాధ్యతను ట్రబుల్ షూటర్ హరీశ్ రావుకు అప్పగింత
- హరీశ్ రావు భరోసాతో అటూ ఇటుగా ఉన్న ఎమ్మెల్యేలు సైతం కారులోనే కొనసాగుతామని చెప్పినట్లు తెలుస్తోంది

హైదరాబాద్

తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ మధ్య టామ్ అండ్ జెర్రీ పోరాటం హోరాహోరీగా కొనసాగుతోంది. విదేశీ పర్యటన నుంచి తిరిగొచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఆపరేషన్ ఆకర్ష్ 2.ా ప్రారంభించేందుకు కసరత్తు చేస్తుండగా, సీఎం వలకు ఎవరూ చిక్కకుండా? ఎమ్మెల్యేలను కాపాడుకోడానికి బీఆర్ఎస్ ఎత్తుగడలు వేస్తోంది. ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కుమారుడి వివాహానికి దాదాపు ఎమ్మెల్యేలందరికీ ఆహ్వానం అందింది. ఈ వివాహం కోసం బాలి వెళ్లిన బీఆర్ఎస్ శాసనసభ్యులతో ట్రబుల్ షూటర్ హరీశ్ రావు కూడా జాయిన్ అయ్యారు బీఆర్ఎస్‌కు ప్రతిపక్ష హోదా లేకుండా చేయాలనే ఏకైక టార్గెట్‌తో ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టిన కాంగ్రెస్? - మిగతా3లో



## అమెరికా స్టోర్‌లో కాల్పులు.. భారత సంతతి వ్యక్తి మృతి

- స్టోర్‌లో దోపిడీకి ప్రయత్నించిన యువకుడు గన్‌తో కాల్పులు
- కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన పటేల్‌ను రెండు హాస్పిటల్స్‌కు తరలించినప్పటికీ ఫలితం లేకపోయింది.



## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి


- మంత్రి పొన్నం ప్రభాకర్
- ఉత్సవాలకు ప్రశాంత వాతావరణం కల్పించాలి
- బాధ్యతాయుతంగా పని చేయాలి
- అందరు సమన్వయంతో పనిచేయాలి
- గతంలో జరిగిన లోటుపాట్లు పునరావృతం కాకుండా చూసుకోవాలి

హైదరాబాద్

వచ్చేనెల7 తేదీ నుండి నిర్వహించు గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ - మిగతా3లో

# 2029లో ప్రధాని రాహుల్ గాంధీనే

- ప్రజలకు చేరువైయేందుకు సోషల్ మీడియా బలమైన సాధనం
- పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోదీ మీడియా సంస్థలను మూసివేశారు
- కానీ సోషల్ మీడియాని ఆపలేకపోయారు
- ప్రతి గ్రామానికి, ప్రతి వార్డుకు ఒక సోషల్ మీడియా సోల్జర్‌ని నియమించాలని నేతలకు పిలుపు
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



సూర్యాపేట:

2029 పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడాన్ని ఎవ్వరూ ఆపలేరని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నేత కష్టపడి పని చేసి ఆ దిశగా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ప్రతి కార్యక్రమాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయాల్సిన బాధ్యత సోషల్ మీడియా సోల్జర్స్‌పై ఉందని ఆయన చెప్పారు. తాను - మిగతా3లో



## 43 మంది డాక్టర్లపై మమత సర్కార్ బదిలీ వేటు

- ఆరోగ్య శాఖ నుంచి డాక్టర్ల బదిలీ నోటిఫికేషన్ వెలువడిన వెంటనే వైద్యవర్గాలు, విపక్ష పార్టీల నుంచి విమర్శలు
- ఏకకాలంలో పెద్దఎత్తున వైద్యులను బదిలీ చేయడం ప్రభుత్వ ప్రతీకార ధోరణకి నిదర్శనం
- నిరసన ఉద్యమంలో పాల్గొన్నందుకు శిక్షగానే 43 మంది వైద్యులను బదిలీ చేశారని యూడీఎఫ్‌ఏ ఆరోపణ

# రేవంత్ బీజేపీలో చేరడం ఖాయం



- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రుణమాఫీకి రూ.40వేలకోట్లు కావాలని రేవంత్ చెప్పారు..
- ప్రధానమంత్రి మోడీ అంటే ఎందుకు భయమో
- రేవంత్ రెడ్డి తదుపరి రాజకీయ మజిలీ బీజేపీనే
- ప్రతి ఒక్క రైతుకి రుణమాఫీ అయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం
- రుణమాఫీకి రూ.40వేలకోట్లు కావాలని రేవంత్ చెప్పారు..
- రెండురోజుల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు

హైదరాబాద్

ఇంటింటికి తిరిగి రుణమాఫీ పై వివరాలు సేకరిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కలెక్టర్ల దగ్గర వివరాలు, వినతులు సమర్పిస్తాం. ప్రతి నియోజకవర్గంలో వివరాల సేకరణ కోసం ఒక ఇన్చార్జిని నియమిస్తాం. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ప్రధానమంత్రి మోడీ అంటే ఎందుకు భయమో దానికి అసలు కారణాన్ని రేవంత్ రెడ్డి ఈ మధ్యనే తన సన్నిహితులు వద్ద బయట పెట్టుకున్నారు. రేవంత్ రెడ్డి తదుపరి రాజకీయ మజిలీ బీజేపీనే. త్వరలోనే రేవంత్ రెడ్డి బీజేపీలో తన బృందంతో చేరడం ఖాయం. నేను పుట్టింది - మిగతా3లో

## సింగరేణిని ఇతర రంగాల్లో విస్తరించాలి



- భవిష్యత్ ప్రణాళికలు, అభివృద్ధిపై డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష
- పెట్రోల్, డీజిల్, బొగ్గు వంటి సాంప్రదాయ ఇంధన వనరులకు కాలం చెల్లుతోంది
- భవిష్యత్ అంతా విద్యుత్ బ్యాటరీలే కేంద్రంగా మారబోతున్నాయి
- సింగరేణి సంస్థ తన మనుగడను కొనసాగిస్తూ ఆస్తులను, సంపదను సృష్టించుకోవాలి

హైదరాబాద్

సింగరేణి ఇతర మైనింగ్ రంగాల్లో విస్తరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. అంబేద్కర్ సచివాలయంలో సంస్థ భవిష్యత్ ప్రణాళికలు, - మిగతా3లో



## పలు దేశాల్లో మంకీపాక్స్ కలకలం

- దేశంలో పరిస్థితిపై కేంద్రం సమీక్ష..!
- ఆఫ్రికా దేశాల్లో మంకీపాక్స్ అధికంగా తీవ్రత
- అన్ని దేశాల్లో కలిపి ఇప్పటివరకు 15,600 మందికి సోకిన వైరస్
- అప్రమత్తమైన భారత్.. ముందస్తు చర్యలు

# సిద్ధప్ప.. ఏందప్పా..



**బెంగళూరు :** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ల్యాండ్ స్కామ్ కేసులో ఆయన ఇరుక్కునే అవకాశాలున్నాయి. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కి స్థల కేటాయింపుల్లో అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు సిద్ద రామయ్య. కర్ణాటక గవర్నర్ తావర్‌చంద్ గహ్లోట్ ఇప్పటికే విచారణకు ఆదేశించారు. ముగ్గురు సోషల్ యాక్టివిస్ట్‌లు వేసిన పిటిషన్ల ఆధారంగా విచారణ జరుపుతున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి కార్యాలయానికి నోటీసులు అందాయి. ఇదే విషయాన్ని అధికారులు వెల్లడించారు. ఈ కేసుని రాజకీయ కుట్రగా చెబుతున్నారు సిద్దరామయ్య. గత నెలలోనే ముఖ్యమంత్రికి షోకాజ్ నోటీసులు ఇచ్చారు గవర్నర్. వారం రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని తేల్చి చెప్పారు. ఎందుకు చర్యలు తీసుకోకూడదో కూడా వివరించాలని స్పష్టం చేశారు. దీనిపై సిద్దరామయ్య సర్కార్ భగ్గుమంది. వెంటనే ఆ నోటీసులు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసింది. అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని మండి పడింది. రూ. కోట్ల మేర అవినీతి జరిగిందన్న ఆరోపణలున్నాయి. జులైలో లోకాయుక్త పోలీసులకు ఇదే విషయమై ఫిర్యాదు చేశారు. సిద్దరామయ్య సతీమణి పార్వతి పేరుపైన 14 స్థలాల్ని కేటాయించినట్టు ఆరోపించారు. ఈ కారణంగా రూ.45 కోట్ల స్కామ్ జరిగినట్టు చెబుతున్నారు.సిద్దరామయ్యతో పాటు ఆయన సతీమణి పార్వతి, కొడుకు యతీంద్ర, ఓజఆంలోని సీనియర్ అధికారుల పేర్లనూ ఈ ఫిర్యాదులో చేర్చారు. కేసరే గ్రామంలో ఓజఆం సిద్దరామయ్య సతీమణి పార్వతికి చెందిన భూమిని సేకరించింది. అందుకు బదులుగా ఆమెకి మైసూరులో ఓ ప్లాట్‌ని కేటాయించింది. అయితే...ఈ ప్లాట్ విలువ చాలా ఎక్కువ అని, కావాలనే ఆమెకి ప్రయోజనం కలిగించేలా అధికారులు వ్యవహరించారని ఆరోపిస్తున్నారు పిటిషనర్లు. సిద్దరామయ్య భార్యకి ఆ స్థలం గిఫ్ట్‌గా వచ్చిందని వాదిస్తున్నా...పిటిషనర్లు మాత్రం ఆ స్థలాన్ని ఆక్రమించారని చెబుతున్నారు. ఇప్పటికే ఈ కేసుపై కొత్త ఈఎఖ్ఈ నమోదు చేసిన పోలీసులు విచారణ మొదలు పెట్టారు. ఈ వివాదంపై డిప్యుటీ సీఎం డీకే శివకుమార్ స్పందించారు. ఈ రాజకీయ దాడిని ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. సిద్దరామయ్యకి అన్ని విధాలుగా అండగా ఉంటామని వెల్లడించారు. లీగల్‌గా ఏం చేయొచ్చో ఇప్పటికే ఓ నిర్ణయించుకున్నామని అన్నారు. వెనకబడిన వర్గానికి చెందిన నేతపై ఇలా రాజకీయంగా కక్ష సాధిస్తున్నారని మండి పడ్డారు

### హైకోర్టులో సవాల్

మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ భూముల కేటాయింపు వ్యవహారం కర్నాటక సీఎం సిద్ధరామయ్య మెడకు చుట్టుకుంటోంది. ఈ వ్యవహారంలో ఆయనను విచారించేందుకు కర్నాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ అనుమతి మంజూరు చేశారు. అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 17, భారత నాగరిక్ సురక్ష సంహిత సెక్షన్ 218కింద సీఎం సిద్ధరామయ్యను విచారించేందుకు గవర్నర్ అనుమతి మంజూరు చేశారు.తాజా పరిణామాలపై కాంగ్రెస్ భగ్గుమంది. కర్నాటక కాంగ్రెస్ సర్కారును కూల్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ ఆరోపించింది. ఈ వ్యవహారంపై చర్చించేందుకు ఈ సాయంత్రం కర్నాటక కేబినెట్ అత్యవసర సమావేశమవుతోంది. ఈ వ్యవహారంలో ఏం చేయాలనేదానిపై సిద్ధరామయ్యతో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఐఅ వేణుగోపాల్ మాట్లాడినట్టు తెలుస్తోంది. మరో వైపు గవర్నర్ అనుమతి మంజూరు చేయడాన్ని సవాల్ చేస్తూ కర్నాటక హైకోర్టును ఆశ్రయించే ఆలోచనలో సీఎం సిద్ధరామయ్య ఉన్నారు.మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ భూముల కుంభకోణం వ్యవహారంలో ముగ్గురు వ్యక్తులు గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదులను పరిశీలించిన తర్వాత వాటి విషయమై సంతృప్తి చెందిన గవర్నర్- సీఎంపై విచారణకు అనుమతి మంజూరు చేసినట్టు రాజ్‌భవన్ లేఖ విడుదల చేసింది. ముడాకు సంబంధించి 14 ఇళ్ల స్థలాలను సిద్ధరామయ్య భార్యకు కేటాయించారన్నది ఆయనపై ఉన్న ప్రధాన ఆరోపణ

## అమెరికా స్టోర్‌లో కాల్పులు..

## భారత సంతతి వ్యక్తి మృతి



**న్యూఢిల్లీ / వాషింగ్టన్:** అమెరికాలో నివసిస్తున్న భారత సంతతి వ్యక్తి కాల్పుల్లో మరణించాడు. ఆయన స్టోర్‌లో దోపిడీకి ప్రయత్నించిన యువకుడు గన్‌తో కాల్పులు జరిపాడు. మృతుడ్ని 36 ఏళ్ల మైనాంక్ పటేల్‌గా గుర్తించారు. నార్త్ కరోలినాలో ఈ సంఘటన జరిగింది. 2580 ఎయిర్‌పోర్ట్ రోడ్‌లో టొబాకో హౌస్ పేరుతో కన్వీనియన్స్ స్టోర్‌ను పటేల్ నిర్వహిస్తున్నాడు. మంగళవారం ఉదయం అతడి స్టోర్‌లో కాల్పులు జరిగినట్లు పోలీసులకు సమాచారం అందింది. వారు వెంటనే అక్కడకు చేరుకున్నారు. కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన పటేల్‌ను రెండు హాస్పిటల్స్‌కు తరలించినప్పటికీ ఫలితం లేకపోయింది. చికిత్స పొందుతూ అతడు చనిపోయాడు. కాగా, సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించిన పోలీసులు ఒక యువకుడు పటేల్‌పై కాల్పులు జరిపినట్లు గుర్తించారు. మైనర్ బాలుడ్ని కస్టడీలోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. స్టోర్‌లో దోపిడీ కోసమే పటేల్‌పై కాల్పులు జరిపి ఉంటాడని అనుమానిస్తున్నారు. పటేల్ హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు కాల్పుల్లో పటేల్ మరణించిన విషయం తెలుసుకున్న అతడి కస్టమర్లు విచారం వ్యక్తం చేశారు. బుధవారం అతడి షాపు వద్ద నివాళి అర్పించారు. 'మైక్'గా పిలుచుకునే పటేల్ ఉదారమైన, దయగల వ్యక్తి అని పేర్కొన్నారు. పటేల్ భార్య గర్భవతి కాగా, ఐదేళ్ల కుమార్తె కూడా ఉన్నది.

## 43 మంది డాక్టర్లపై మమత సర్కార్ బదిలీ వేటు




**కోల్‌కతా:** ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్‌లో మహిళా ట్రైనీ డాక్టరుపై అత్యాచారం, హత్య ఘటనకు సంబంధించి దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్న నేపథ్యంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం అనూహ్య చర్యకు దిగింది. సుమారు 43 మంది డాక్టర్లను బదిలీ చేస్తూ శనివారంనాడు ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు ఆరోగ్య శాఖ నుంచి డాక్టర్ల బదిలీ నోటిఫికేషన్ వెలువడిన వెంటనే వైద్యవర్గాలు, విపక్ష పార్టీల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. ఏకకాలంలో పెద్దఎత్తున వైద్యులను బదిలీ చేయడం ప్రభుత్వ ప్రతీకార ధోరణకి నిదర్శనమని ఆరోపించాయి. మెడికల్ స్టూడెంట్లు, జూనియర్ వైద్యులు చేపట్టిన నిరసన ఉద్యమంలో పాల్గొన్నందుకు శిక్షగానే 43 మంది వైద్యులను బదిలీ చేశారని, ఈ చర్యను తాము ఖండిస్తున్నామని యూనైటెడ్ డాక్టర్స్ అసోసియేషన్ (యూడీఎఫ్ఏ) ప్రకటించింది. వైద్యుల బదిలీలు పూర్తిగా అన్యాయమని పేర్కొంది. హత్యాచార ఘటనలో బాధితురాలికి న్యాయం, వైద్యుల భద్రత కల్పించాలని కోరుతూ తాము చేస్తున్న డిమాండ్లపై వెనక్కి తగ్గేది లేదని తెలిపింది.

### బీజేపీ ఖండన

కాగా, ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనలో న్యాయం జరగాలని గళం విప్పినందుకు ప్రతిగానే 43 మంది వైద్యులను రాష్ట్ర ప్రభుత్వ బదిలీ చేసిందంటూ బీజేపీ జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా తప్పుపట్టారు. ఈ ఘటనకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిని కోల్‌కతా పోలీసులు బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు. బాధితురాలికి న్యాయం జరగాలని దేశంలోని ప్రతి ఒక్కరూ డిమాండ్ చేస్తుంటే, న్యాయం జరిపించడానికి బదులుగా తృణమూల్ ప్రభుత్వం రేపిస్టులను కాపాడుతోందని తప్పుపట్టారు. టీఎంసీ అంటే 'తాలిబాన్ ముఝే చాహియే' అని ఆయన అభివర్ణించారు.

## ఆందోళన విరమించండి..

### సమస్యల పరిష్కారానికి కమిటీని ఏర్పాటు చేస్తాం : వైద్యులకు కేంద్రం విజ్ఞప్తి




పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కోల్‌కతాలోని ఆర్‌జీ కార్ మెడికల్ కళాశాలలో 31 ఏళ్ల ట్రైనీ వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఘటన దేశ వ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఘటనను నిరసిస్తూ గత ఎనిమిది రోజులుగా వైద్యులు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతున్నారు. విధులను బహిష్కరించి బాధిత వైద్యురాలికి న్యాయం చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఈ ఘటనను నిరసిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు ఇవాళ 24 గంటల పాటు వైద్యులు సమ్మెకు దిగారు. దీంతో దేశవ్యాప్తంగా వైద్య సేవలు నిలిచిపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం స్పందించింది. నిరసన చేస్తున్న వైద్యులు తక్షణమే ఆందోళన విరమించాలని కోరింది. వైద్యులు, ఇతర సిబ్బంది భద్రత కోసం ఓ కమిటీని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. వైద్య వృత్తిలో ఉన్నవారి భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై కమిటీకి సలహాలు, సూచనలు ఇవ్వొచ్చని తెలిపింది. ప్రస్తుతం డెంగ్యూ, మలేరియా కేసులు పెరుగుతున్న దృష్ట్యా ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఆందోళన విరమించి వెంటనే విధుల్లోకి చేరాలని విజ్ఞప్తి చేసింది.

## ముడా కుంభకోణం బీజేపీ కుట్ర..

## సీఎం రాజీనామా చేసే ప్రసక్తే లేదు



ముడా కుంభకోణం కేసులో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పై విచారణకు ఆ రాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోట్ అనుమతించడంతో సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేస్తారనే అంచనాలు జోరందుకున్నాయి. అయితే ఈ ఊహాగానాలను కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కొట్టిపారేశారు. సీఎం సిద్ధరామయ్య ఎట్టి పరిస్థితుల్లో సీఎం పదవికి రాజీనామా చేయబోరని డీకే స్పష్టం చేశారు. కర్ణాటక క్యాబినెట్ అంతా ఆయనకు మద్దతుగా ఉన్నదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కూడా సిద్ధరామయ్యకు అండగా ఉందని అన్నారు. ముడా కుంభకోణం బీజేపీ కుట్ర అని డీకే ఆరోపించారు. గవర్నర్ కార్యాలయం బీజేపీ కార్యాలయంలా మారిపోయిందని మండిపడ్డారు. కేంద్ర దర్యాప్తు సంస్థలతోపాటే గవర్నర్ వ్యవస్థను కూడా నరేంద్ర మోదీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని డీకే శివకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టం తమకు రక్షణ కల్పిస్తుందనే నమ్మకం తమకు ఉన్నదని చెప్పారు. రాజకీయంగా, చట్టబద్ధంగా తాము ఈ కుట్రను ఎదుర్కొంటా మని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అధికారంలో ఉంటే.. అక్కడ గవర్నర్‌లు ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ కుట్రలను తాము సాగనివ్వబోమని చెప్పారు.

## డీఎల్ఎఫ్ మాల్‌కు

## బాంబు బెదిరింపు.. జనం బెంబేలు





**న్యూఢిల్లీ:** నొయిడా లోని డీఎల్ఎఫ్ మాల్ లో బాంబు పెట్టినట్టు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు మెయిల్ రావడం శనివారం ఉదయం తీవ్ర కలకలం సృష్టించింది. సమాచారం అందిన వెంటనే పోలీసు టీమ్, అగ్నిమాపక దళాలు, డాగ్ స్క్వాడ్ హుటాహుటిన అక్కడకు చేరుకుని మాల్స్‌లోని విజిటర్లు, సిబ్బందిని సురక్షితంగా బయటకు తరలించారు. సినిమా స్క్రీనింగ్‌ను మధ్యలోనే నిలివేసి అనంతరం క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.

**బాంబు బెదిరింపు కాదు, మాక్ డ్రిల్...**

కాగా, ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లోని పలు షాపింగ్ మాల్క్‌కు బాంబు బెదిరింపులు వచ్చాయన్న వార్తలపై నొయిడా పోలీసులు వివరణ ఇచ్చారు. ఎలాంటి బాంబు బెదిరింపులు రాలేదని, రెగ్యులర్‌గా జరిపే సెక్యూరిటీ డ్రిల్స్ జరిపామని నొయిడా డీసీపీ రామ్ బదన్ సింగ్ తెలిపారు. డీఎల్ఎఫ్ మాల్‌లో ఈ సెక్యూరిటీ డ్రిల్ జరిపినట్టు ఆయన చెప్పారు. పెద్ద ఏరియాల్లో ఇలాంటి సెక్యూరిటీ డ్రిల్స్ జరపడం వల్ల ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగక్కుండా చూడవచ్చని, తాము జరిపిన మాక్ డ్రిల్స్‌లో అగ్నిమాపక సిబ్బంది, డాగ్ స్క్వాడ్, పోలీసు టీమ్‌లు పాల్గొన్నట్టు వివరించారు. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లోని డీఎల్ఎల్ మాల్ ఆఫ్ ఇండియాలో ఒక మల్టీప్లెక్స్ సినిమా హాల్, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్, ఫుడ్ జోన్ తదితర మాల్స్ ఉన్నాయి. లీడింగ్ బ్రాండ్ హౌస్‌లు, ఫుట్ వేర్, స్పోర్ట్ వేర్, సెలూన్లు వంటి దుకాణాలు సైతం ఉన్నాయి. కాగా, ఢిల్లీలోని డీఎల్ఎఫ్ ప్రోమేనేడ్, గురుగావ్‌లోని ఆంబియన్స్ మాల్‌కు కూడా శనివారంనాడు బాంబు బెదిరింపు కాల్స్ రావడంతో పోలీసులు, బాంబ్ స్క్వాడ్ అక్కడకు చేరుకుని మాల్స్‌లోని జనాలను సురక్షితంగా బయటకు పంపించారు. తనిఖీలు చేపట్టారు.

# సాహసమే ఊపిరిగా..



**తుంగభద్ర డ్యాం గేట్‌కు స్టాప్‌లాగ్ బిగించడంలో అధికారుల పట్టుదల**

**బళ్లారి(బెంగళూరు):** తుంగభద్ర జలాశయం 19వ గేటుకు స్టాప్‌లాగ్ బిగించేందుకు ఇంజనీయర్లు, కార్మికులు ఏమాత్రం విశ్వాసం సన్నగిల్లకుండా సాహసం చేస్తున్నారు. శుక్రవారం ఉదయం నుంచి స్టాప్‌లాగ్ బిగించేందుకు అనేక అడ్డంకులు ఎదురయినా ఫస్ట్ ఎలిమెంట్‌ను స్పిల్‌వే మీదకు భద్రంగా చేర్చారు. ఓ పక్క డ్యాం గేట్లద్వారా నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. కొత్తగా తయారు చేసిన స్టాప్‌లాగ్ బిగించేందుకు గోడకు ఉండే ఒక లాక్ అడ్డు వచ్చింది. దాన్ని తొలగిస్తే గేట్లు గోడలు దెబ్బతినిపోతాయి. ఇందుకు ఇంజనీయర్లు కొత్త ఆలోచన చేశారు. స్టాప్‌లాగ్‌ను పైనుండి గేటు గాడిలో అమర్చాలని నిర్ణయించుకున్నారు. గేటుకు ఉండే కౌంటర్ వెయిట్‌ను కిందకు దించేశారు. పైన ఉండే హెూస్టుప్లాట్‌ఫారం తొలగించారు. ఈరెండు తొలగించేందుకు రాత్రి వరకూ సమయం పట్టింది. ఇక రాత్రి స్టాప్‌లాగ్‌ను దించేందుకు పనులను ప్రారంభించారు. ఒక వైపు తేలిక పాటి జల్లులు కురుస్తున్నాయి. అయినా ఇంజనీయర్లు ఏమాత్రం పట్టు సడలించుకోకుండా పనులు చేశారు. హెూస్టుప్లాట్ ఫారం బరువు 32 టన్నులు ఉండగా, కౌంటర్ వెయిట్ గేటు తూకం 40 టన్నులు ఉంది. ఈ రెండూ కిందకు దించేశారు. నూతనంగా తయారు చేసిన స్టాప్‌లాగ్ ఒక్కక్కటి 12 నుండి 13 టన్నులు బరువు ఉంటుంది. శుక్రవారం రాత్రి ఎంత సమయం అయినా స్టాప్‌లాక్ బిగించాలనే పట్టుదలతో ఇంజనీయర్లు కృషిచేశారు. ఎట్టకేలకు రాత్రి పదిగంటలకు విజయం సాధించారు. ఫస్ట్ ఎలిమెంట్‌ను దాని స్థానంలోకి చేర్చారు. ఇంకా నాలుగు భాగాలను గేట్ స్థానంలో బిగించాల్సి ఉంది. ఆ దిశగా పనులు సాగుతున్నాయి. సీడబ్ల్యుసీ అధికారులు, ఏపీ, కర్ణాటక మంత్రులు, ముఖ్యమంత్రులు జరుగుతున్న పనుల గురించి ఆరాతీస్తున్నారు. పనులు చేసే సమయం లో ఊహించని ప్రమాదం సంభవిస్తే చికిత్స చేయడం కోసం వైద్యులు, అంబులెన్సులను అక్కడే మోహరించారు.

## పలు దేశాల్లో మంకీపాక్స్ కలకలం



ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో మంకీపాక్స్ కలకలం రేపుతోంది. ముఖ్యంగా ఆఫ్రికా దేశాల్లో మంకీపాక్స్ తీవ్రత అధికంగా ఉంది. ఈ వైరస్ అన్ని దేశాల్లో కలిపి ఇప్పటివరకు 15,600 మందికి సోకగా.. అందులో 537 మంది ప్రాణాలు కోల్పోయారు. మరణించిన వారిలో 96 శాతం మంది కాంగో దేశానికి చెందిన వారే ఉన్నారు. ఇటీవల పాకిస్థాన్‌లో కూడా మంకీపాక్స్ కేసు నమోదైంది. దాంతో భారత్ అప్రమత్తమైంది. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా కేంద్ర ఆరోగ్య శాఖ సమీక్షా సమావేశం నిర్వహించింది. ఆరోగ్యమంత్రి జేపీ నడ్డా సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో దేశంలో మంకీపాక్స్ ప్రవేశించే అవకాశాలపై చర్చించారు. అదేవిధంగా ఒకవేళ మంకీపాక్స్ వస్తే దాన్ని అడ్డుకోవడం ఎలా, ఎలాంటి జాగ్రత్త చర్యలు తీసుకోవాలి..? అనే అంశాలు కూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చాయి.

## నిర్మాణంలో ఉండగా మూడోసారి కూలిన వంతెన



**పాట్నా:** బీహార్‌లో పాత వంతనెలు, నిర్మాణంలో ఉన్న వంతెనలు వరుసగా కుప్పకూలిన ఘటనలు ఇటీవల బెంబేలెత్తించగా, తాజాగా అగువనీ ఘాట్-సుల్తాన్ గంజ్ మధ్య నిర్మాణంలో ఉన్న వంతెనలోని ఒక భాగం శనివారం ఉదయం కుప్పకూలింది. నిర్మాణంలో ఉన్న ఈ వంతెనలోని వివిధ భాగాలు కుప్పకూలడం వరుసగా ఇది మూడోసారి. రోడ్ కన్‌స్ట్రక్షన్ డిపార్ట్‌మెంట్ (ఆర్‌సీడీ) అధికారుల సమాచారం ప్రకారం, ఈ వంతెనలోని కొంతభాగం 2023 జూన్ 5 న కుప్పకూలి గంగానదిలో కొట్టుకుపోయింది. ఇదే వంతెనలోని మరి కొంత భాగం 2022 ఏప్రిల్‌లో కుప్పకూలింది. తాజాగా, నెంబర్ 9-10 స్తంభాల మధ్య భాగం కూలిపోయింది. రూ.1710 కోట్ల నిర్మాణ వ్యయంతో ఎస్‌పీ సింగ్లా కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్ ఈ వంతెన నిర్మాణం జరుపుతోంది. గంగానదిపై నిర్మిస్తున్న ఈ వంతెన నిర్మాణం వల్ల సుల్తాన్ గంజ్, ఖగరియా, సహర్సా, మాధేపుర, సుపౌల్ మధ్య ప్రయాణసమయం ఆదా అవుతుంది. గంగానది వెంబడి ఎన్‌హెచ్31, ఎన్‌హెచ్80లను కూడా ఈ వంతెన కలుపుతుంది. డిజైన్ లోపాలతో పాటు నిర్మాణ సామగ్రి నాణ్యతతో రాజీపడినట్టు ఐఐటీ రూర్కీ నిపుణులు ఇటీవల వెల్లడించినప్పటికీ వంతెన నిర్మాణ సంస్థకే తిరిగి పునర్నిర్మాణ బాధ్యతను ఆర్‌సీడీ అప్పగించింది. తొలుత నిర్మాణ కంపెనీలను బ్లాక్ లిస్ట్‌లో పెట్టడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్‌సీడీ చెప్పినప్పటకీ అదే నిర్మాణ సంస్థకు పునర్నిర్మాణ బాధ్యతలను అప్పగించింది. వంతెనల నిర్మాణంలో నాసిరకం ప్రమాణాలు పాటిస్తున్నారని పలువురు ఆందోళనలు వ్యక్తం చేసినప్పటికీ ఆర్‌సీడీ కానీ, ఆర్‌సీడీ బాధ్యతలు నిర్వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హా కానీ వాటిని పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

# 2029లో ప్రధాని రాహుల్ గాంధీనే

-మొదటిపేజీ తరువాయి


ఇప్పుడే సోషల్ మీడియా గురించి నేర్చుకుంటున్నట్లు మంత్రి చెప్పుకొచ్చారు.

**ప్రధాని మోడీని అడ్డుకున్నాం..**

ఈ తరంలో ప్రజలకు చేరువైయేందుకు సోషల్ మీడియా బలమైన సాధనం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ మీడియా సంస్థలను మూసివేశారని, కానీ సోషల్ మీడియాని ఆపలేకపోయారన్నారు. ఆ మాధ్యమం ద్వారానే కాంగ్రెస్ ప్రచారం చేసి బీజేపీ సీట్లు తగ్గేలా చేయగలిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. 2029ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడానికి దీన్నే ప్రధాన మాధ్యమంగా వాడుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

**టికెట్ కష్టమే..!**

సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే వాళ్లకు పార్టీలో సరైన



ప్రాధాన్యత ఉంటుందని మంత్రి అన్నారు. ప్రతి గ్రామానికి, ప్రతి వార్డుకు ఒక సోషల్ మీడియా సోల్జర్‌ని నియమించాలని నేతలకు పిలుపునిచ్చారు. ఇందుకు కాంగ్రెస్ మండల, గ్రామ శాఖల అధ్యక్షులు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మహిళలు, మహిళా సంఘాల సభ్యులను సోషల్ మీడియాలో యాక్టివ్ చేయించాలని చెప్పారు. సోషల్ మీడియాపై నాలెడ్జ్ లేకుంటే నేతలకు పార్టీ టికెట్ ఇవ్వడం కష్టమే అని మంత్రి అన్నారు.

**చురుగ్గా ప్రచారం చేయండి..**

కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో తాము చేస్తున్న అభివృద్ధి పనులు ప్రచారం చేయడంలో వెనకపడినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. అభివృద్ధిలో రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలం ఎంత చురుగ్గా ఉన్నామో అదే విధంగా సోషల్ మీడియాలో వాటిని ప్రచారం చేయడంలో స్థానిక నేతలు అంతే చురుగ్గా ఉండాలని మంత్రి ఆదేశించారు. కోదాడు, హుజూర్నగర్ నియోజకవర్గాల్లో ఏ ఒక్క ఎకరం ఎండిపోవడానికి వీల్లేదని, అందుకు ప్రతి లిఫ్ట్‌కు మరమ్మతులు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

# రేవంత్ బీజేపీలో చేరడం ఖాయం

-మొదటిపేజీ తరువాయి

బీజేపీలోనే.. చివరికి బీజేపీలోనే తన రాజకీయ ప్రస్థానం ముగుస్తుందని ప్రధానమంత్రికి, అమిత్ షా లకు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. నేను కాషాయ జెండాతోనే ఏబీవీపీలో రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించాను? అదే జెండా కప్పుకొని చనిపోతానని మోడీతో చెప్పింది? వాస్తవమా కాదా రేవంత్ చెప్పాలి? ఈ అంశంలో రేవంత్ ప్రజలకు క్లారిటీ ఇవ్వాలని అన్నారు.

**ప్రతి ఒక్క రైతుకి రుణమాఫీ అయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం**

రాష్ట్రంలో రుణమాఫీ అంతా డొల్ల అని.. గ్రామస్థాయిలో రుణాలు మాఫీ కాని రైతుల వివరాలు సేకరించి కలెక్టర్లకు అందజేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వంకుట్ల తారకరామారావు అన్నారు. కేటీఆర్ శనివారం మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట ఎమ్మెల్యే అధికారిక నివాసంపై దాడి చేసిన వారిపై ప్రభుత్వం కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. సీఎం సొంత మీడియా ప్రతినిధులు కమలాసన్‌రెడ్డిలాంటి సీనియర్ అధికారిపై దాడి చేసినంత పని చేశారన్నారు. ఓ వైపు సీఎం అధికారిక మీడియానేమో ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారులపై దాడి చేస్తుంది.. మరోవైపు సీఎం, ప్రభుత్వమేమో ప్రభుత్వ ఆస్తులపైనే దాడి చేస్తుందని విమర్శించారు.

రుణమాఫీకి రూ.40వేలకోట్లు కావాలని రేవంత్ చెప్పారు..

రాష్ట్రంలో రుణమాఫీకి 47లక్షల మందికి రుణమాఫీ కావాలని ఎస్ఎల్బీసీ చెప్పింది.. రుణ మాఫీ కోసం రూ.40 వేల కోట్లు అవసరమవుతుందని రేవంత్ రెడ్డి చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. రూ.31వేల కోట్లు అంటూ కేబినెట్ ఆమోదించిందని.. రూ.26వేల కోట్లంటూ బడ్జెట్ ఆమోదించిందని.. చివరకు రూ.17వేల కోట్లతో రుణమాఫీ అన్నారన్నారు. కేవలం 22లక్షల మందికి మాత్రమే రుణమాఫీ చేశారన్నారు.



గ్రామస్థాయిలో రుణమాఫీ కానీ రైతుల వివరాలను సేకరిస్తామని.. వివరాలను కలెక్టర్లకు అందజేస్తామని.. ఆ తర్వాత ప్రభుత్వానికి అందజేస్తామన్నారు.

రెండురోజుల అనంతరం రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు మొదలుపెడుతామని.. ప్రతి ఒక్క రైతుకి రుణమాఫీ అయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. ప్రతి మంత్రి నియోజక వర్గం నుంచి మొదలుకొని ముఖ్యమంత్రి నియోజకవర్గం వరకు మొదట వివరాలు సేకరించి ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. అప్పటికి కూడా రైతులకు న్యాయం జరగకుంటే ప్రత్యక్ష ఉద్యమానికి శ్రీకారం చుడుతామన్నారు. మా కాల్ సెంటర్‌కి దాదాపు 1.20లక్షల ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఒక ప్రొఫార్మా తయారు చేసి.. దాని ఆధారంగా సమాచారాన్ని సేకరిస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యే కానీ, మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకులు కానీ బాధ్యతలు తీసుకుంటారన్నారు.

**ఆందోళనలో రైతులు**


గ్రామంలోని ప్రతి ఇంటికి బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లి ఈ సమాచారాన్ని నేరుగా సేకరిస్తాయన్నారు. కనీసం 40శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదన్నారు. రైతులు అంతా తీవ్ర ఆందోళనలో ఉన్నారని.. రైతు రుణమాఫీ విఫలమైన నేపథ్యంలో దాని నుంచి దృష్టి మళ్లించేలా అటెన్షన్ డైవర్షన్ కార్యక్రమాలను కాంగ్రెస్ చేస్తుందని విమర్శించారు. సీఎం వందశాతం రుణమాఫీ పూర్తి అయిందని చెబుతుంటే.. ప్రభుత్వం రుణమాఫీ కానీ వాళ్ల కోసం ప్రత్యేక కౌంటర్లు పెట్టడం డొల్ల వైఖరికి నిదర్శనమన్నారు. ప్రభుత్వంలో ఉండి ప్రభుత్వ ఆస్తులపై దాడి చేయించడం దేనికి నిదర్శనమని నిలదీశారు. కేసీఆర్ గవర్నమెంట్ ఉన్న సమయంలో ఫాక్స్ కాన్ సంస్థ లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని అవగాహన ఒప్పందం కుదుర్చుకుందన్నారు. రేవంత్ రెడ్డి మాటలు, పరిపాలన వైఫల్యం కారణంగా ఫాక్స్ కాన్ ఏమైనా వెనక్కి వెళ్లిపోయిందా..? 40వేలతో చైనా తర్వాత అతిపెద్ద రెండో క్యాంపస్‌ని బెంగళూరులో ఏర్పాటు చేస్తామని సంస్థ చెప్పటం దేనికి నిదర్శనం నిలదీశారు. ఫాక్స్ కాన్ పెట్టుబడులపైన, విస్తరణపై ప్రభుత్వం నిజనిజాలను బయటపెట్టాలని.. తదుపరి విస్తరణను ఫాక్స్ కాన్ సంస్థ చేస్తుందా ? లేదా ? సీఎం చెప్పాలన్నారు. సీఎం, రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడిన మాటలు, చేస్తున్న దుష్ప్రచారం కారణంగానే ఫాక్స్ కాన్ కంపెనీ బెంగళూరుకి పోయిందా ? అనిపిస్తుందన్నారు.

**చట్టాలను గౌరవించే వ్యక్తిని..**
**మహిళా కమిషన్ ఎదుట హాజరవుతా..**

తెలంగాణ మహిళా కమిషన్ జారీ చేసిన నోటీసులపై కేటీఆర్ స్పందించారు. ఈ నెల 24న కమిషన్ ఎదుట హాజరవుతానని తెలిపారు. గత ఎనిమిది నెలలుగా కాంగ్రెస్ పాలనలో జరిగిన దురాగతాల వివరాలను కమిషన్‌కు అందజేస్తానని చెప్పారు. తాను బహిరంగ క్షమాపణలు చెప్పిన తర్వాత కూడా నోటీసులు ఇచ్చారన్నారు. మా మహిళా ఎమ్మెల్యేలపై సీఎం, నేతలు వ్యాఖ్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. తాను చట్టాలను గౌరవించే వ్యక్తినని చెప్పారు. ఈ నెల 24న ఉదయం 11 గంటలకు హాజరుకావాలని కేటీఆర్‌కు మహిళా కమిషన్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే.

# వరంగల్‌ను విడగొట్టద్దు

**వరంగల్ :** ఉద్యమాలకు కేరాఫ్ గా ఉన్న వరంగల్లో మరో ఉద్యమం మొదలవుతుంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జిల్లాల పునర్విభజన జరిగింది. అయితే వరంగల్ నగరాన్ని రెండు జిల్లాలుగా విభజించారు. నగరాన్ని ఏకం చేయాలనే ఉద్యమం మొదలైంది.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత 2016 అక్టోబర్ 11వ తేదీన అప్పటి ప్రభుత్వం వరంగల్ జిల్లాను ఐదు జిల్లాలుగా విభజించింది. వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, మహబూబాబాద్, భూపాల్ పల్లి జనగామ జిల్లాలుగా పునర్విభజన జరిగింది. వరంగల్ నగరంతో పాటు కరీంనగర్, వరంగల్ సరిహద్దు ప్రాంతాలను కలుపుకొని వరంగల్ అర్బన్ జిల్లాగా ఏర్పాటు అయింది. వరంగల్ కార్పొరేషన్ పరిధితో పాటు చుట్టుపక్కల గ్రామాలు వరంగల్ అర్బన్ జిల్లా పరిధిలో కొనసాగాయి. 2021వ సంవత్సరంలో మరోసారి జిల్లాల చేర్పులు మార్పులు చేసి వరంగల్ అర్బన్ ను హన్మకొండగా, వరంగల్ రూరల్ ను వరంగల్ జిల్లాగా మార్చారు.కాకతీయుల రాజధాని వరంగల్ అనగానే త్రినగరి గుర్తుకొస్తుంది. హనుమకొండ, వరంగల్, కాజీపేటలను కలుపుకొని వరంగల్ ను త్రినగరిగా పిలుస్తారు. చారిత్రక కట్టడాలు, అనేక ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలతో పాటు జిల్లా, ప్రాంతీయ కార్యాలయాలకు వరంగల్ నగరం నిలయం. 2016 అక్టోబర్ 11వ తేదీన జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా వరంగల్ నగరాన్ని వరంగల్ అర్బన్ జిల్లాగా మార్చారు. దీంతో వరంగల్ నగర అస్తిత్వానికి వచ్చిన ప్రమాదం ఏమీ లేదు సిటీ అంతా ఒకే పరిధిలో ఉండడంతో అందరూ హ్యాపీగా ఫీలయ్యారు.జిల్లాల మార్పుల చేర్పు?ల్లో భాగంగా 2021 ఆగస్టు 21న వరంగల్ అర్బన్ జిల్లాను హన్మకొండ జిల్లాగా మార్చడం జరిగింది. పేరు మార్పుతో వచ్చిన సమస్యే లేదు. కానీ వరంగల్ నగరం మొత్తం వరంగల్ అర్బన్ జిల్లా పరిధిలో ఉండేది. అర్బన్ పేరు మార్పుతో పాటు నగరాన్ని రెండు ముక్కలుగా చేసి హనుమకొండ జిల్లాగా.. వరంగల్ రూరల్ ను వరంగల్ జిల్లాగా మార్చారు. ఏకశిల నగరాన్ని రెండు ముక్కలు చేసి హనుమకొండ, వరంగల్ జిల్లాలుగా చేసింది అప్పటి ప్రభుత్వం. దీంతో వరంగల్ అస్తిత్వానికి దెబ్బ పడింది.




శ్రీనగరిగా ఉన్న వరంగల్ నగరాన్ని రెండు ముక్కలు చేయడంతో నగరవాసులతో పాటు మేధావులు విద్యావంతులు తీవ్రంగా వ్యతిరేకించారు కానీ ఫలితం లేదు. హనుమకొండ, కాజీపేట ప్రాంతంతో హనుమకొండ జిల్లాగా... వరంగల్ ప్రాంతం, హనుమకొండలోని కొత్త ప్రాంతాన్ని వరంగల్ జిల్లాగా ప్రకటించారు. దీంతో గ్రేటర్ వరంగల్ పరిధితో పాటు చారిత్రక ఏకశిల నగరం రెండు ముక్కలు ముక్కలైంది. చారిత్రక నగరానికి వచ్చే అధితులు, పర్యాటకులు ఇటు పోతే హనుమకొండ జిల్లా, అటుపోతే వరంగల్ జిల్లా ఏంటని ఆశ్చర్యానికి గురవుతున్నారు.వరంగల్ మహా నగరం అస్తిత్వం కోల్పోతుండడంతో వరంగల్ నగరం ఒకే జిల్లాగా ఉండాలనే పోరాటం మొదలైంది. మహానగరం ఏకీకరణ, పునర్నిర్మాణ కమిటీ పేరుతో ఉద్యమాన్ని ప్రారంభించారు. నగర పరిధిలోని మేధావులు విద్యావంతులు మాజీ ప్రజాప్రతినిధులు కలిసి ఉద్యమాన్ని మొదలుపెట్టారు. ఈ ఉద్యమ కమిటీ లక్ష్యం త్రినగరిగా, ఏకశిల నగరంగా పేరున్న వరంగల్ నగరాన్ని ఒకే జిల్లా పరిధిలోకి తేవాలని వీరి పోరాటం. నగర పరిధిలోని మేధావులు, విద్యావంతులు, వ్యాపారులు, విద్యార్థులు, నగర పౌరులను కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేయాలని మహానగర ఏకీకరణ కమిటీ ముందుకు వెళుంది.నగరం ఒకే జిల్లాలో ఉండడం వల్ల విద్యాపరంగా వ్యాపార పరంగా అభివృద్ధి చెందడంతో పాటు హైదరాబాద్ తర్వాత పెద్ద నగరంగా వెలుగొందుతుందని కమిటీ సభ్యులు చెప్పారు ఏకీకరణ కోసం నగరంలో ఉన్న ప్రతి పౌరుని విద్యావంతుని మేధావుని మద్దతు తీసుకుంటున్నామని ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్తామని కమిటీ భాద్యులు సంపత్ రెడ్డి, యాదవరెడ్డి, పెద్ది వెంకట్ నారాయణ చెప్పారు.

## గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి..

-మొదటిపేజీ తరువాయి

కమాండ్ కంట్రోల్ సెంటర్ లో గణేష్ పండగ-2024 పై ఇంటర్ డిపార్ట్మెంటల్ కోఆర్డినేషన్ మరియు ప్రిపేటరీ మీటింగ్ లో ఆయన పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా శాఖల వారీగా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వచ్చే నెల సెప్టెంబర్7 నుండి సెప్టెంబర్ 17 వరకు జరిగే గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం గురించి ముఖ్యమంత్రి ఆదేశాల మెరకు ప్రశాంతంగా జరుపు కోవడానికి అన్ని శాఖలతో సమావేశం జరిగిందని అన్నారు. వారం రోజుల్లో ప్రజా ప్రతినిధులు గణేష్ ఉత్సవ కమిటీతో మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ సెంటర్ లో మీటింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. గణేష్ ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండడానికి ఇంటర్నల్ డిపార్ట్మెంటల్ సమన్వయం చేసుకోవాలని అధికారులతో సమావేశం నిర్వహించామని తెలిపారు. గతంలో జరిగిన లోటుపాట్లు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. విగ్రహాల తయారీ ప్రాంతం నుండి జిల్లాలకు పోయే విగ్రహాల వరకు నగరంలో వివిధ ప్రాంతాలకు వెళ్లే విగ్రహాలకు వరకు రూట్ లలో ఇబ్బందులు లేకుండా చూసుకుంటామని అన్నారు. రోడ్లు విద్యుత్ ఇతర ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్న ప్రజలు సహకారం ఉండాలి అన్నారు. ప్రజల సహకారంతోనే బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి అన్నారు. బాంబే తరువాత హైదారాబాద్ లో గణేష్ ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని అన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మరింత పెంచేలా చూస్తామన్నారు. గణేష్ ఉత్సవాలలో ప్రజలందరికీ భాగస్వామ్యం చేసి ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఏర్పాట్ల కోసం మెట్రో వాటర్ వర్క్స్, వారికి సమాచారం కోసం అప్లికేషన్, నిమజ్జనం అంశం కోర్టు ఆదేశాల ప్రకారమే ముందుకు పోతామన్నారు. స్థానికంగా అనేక స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వం, వాలంటీర్ ఆర్గనైజేషన్ పర్యావరణాన్ని కాపాడే ఎన్జీవో సంస్థల ద్వారా ఎన్నో మట్టి విగ్రహాలు పంపిణీ జరిగింది . విగ్రహ నిమజ్జనం త్వర, త్వరగానే జరుగుతుందని, 48 గంటలు పడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి, అదనపు కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి, జలమండలి మేనేజింగ్ డైరెక్టర్,అశోక్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ ట్రాఫిక్ విశ్వ ప్రసాద్, ఆర్టీసీ, రెవెన్యూ, ఆర్ అండ్ బి, ఎలక్ట్రిసిటీ, ట్రాన్స్పోర్ట్, హెల్త్ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిని ఇతర రంగాల్లో విస్తరించాలి



-మొదటిపేజీ తరువాయి

అభివృద్ధిపై జరిగిన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, బొగ్గు వంటి సాంప్రదాయ ఇంధన వనరులకు కాలం చెల్లుతోందని.. భవిష్యత్ అంతా విద్యుత్ బ్యాటరీలే కేంద్రంగా మారబోతున్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో లిథియం, అనేక మూలకాల అన్వేషణ, వాటిని వెలికితీయడంపై సింగరేణి దృష్టి సారించాలన్నారు. సింగరేణి సంస్థ తన మనుగడను కొనసాగిస్తూ ఆస్తులను, సంపదను సృష్టించుకోవాలని సూచించారు. తద్వారా రాష్ట్ర ప్రజల సంపదైన సింగరేణి ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన జరుగుతుందని డిప్యూటీ సీఎం చెప్పారు. సింగరేణి సంస్థ మెటల్స్, నాన్ మెటల్స్ మైనింగ్‌లో ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలన్నారు. ఇందుకు అవసరమైతే ఓ కన్సెల్టెన్సీని నియమించుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. గ్రీన్ ఎనర్జీలో భాగంగా రాష్ట్రంలో ఫ్లోటింగ్ సోలార్, పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు సన్నాహకాలు చేస్తున్నట్లు అధికారులు డిప్యూటీ సీఎంకు వివరించారు. ఇందుకు సంబంధించి పూర్తి డీపీఆర్‌లు రూపొందిస్తున్నామని.. త్వరలోనూ వాటిని ప్రభుత్వానికి అందిస్తామని విక్రమార్కకు వివరించారు. ఒడిశాలోని నైనీ బ్లాక్‌లో బొగ్గు ఎప్పటినుంచి ఉత్పత్తి ఆరంభిస్తారని భట్టి ఆరా తీశారు. సమీక్షా సమావేశంలో ఎనర్జీ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, స్పెషల్ సెక్రెటరీ కృష్ణభాస్కర్, సింగరేణి సీఎండీ బలరామ్ నాయక్ పాల్గొన్నారు.

## గులాబీలో ఆపరేషన్?




-మొదటిపేజీ తరువాయి

ఇప్పటివరకు 10 మంది ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ కండువాలు కప్పింది. ఇంకా 16 మంది ఎమ్మెల్యేలను హస్తం గూటికి రప్పించేందుకు సామ దాన బేధ దండోపాలయాలను ప్రయోగిస్తోంది. ఐతే కొందరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్‌పై విముఖత వ్యక్తం చేయడంతో కొద్దిరోజులుగా బ్రేక్ పడింది. ఇక సీఎం విదేశీ పర్యటన నుంచి తిరిగి రావడంతో రెండో విడత ఆకర్ష్‌కు తెర తీయనున్నట్లు ప్రచారం జరుగుతోంది ఎమ్మెల్యేలు జారిపోకుండా చూసుకునే బాధ్యతను ట్రబుల్ షూటర్ హరీశ్ రావుకు అప్పగించిందని చెబుతున్నారు. అందుకే ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కుమారుడి వివాహానికి ఎమ్మెల్యేలతోపాటుగా బాలి వెళ్లిన హరీశ్ రావు? పార్టీ నుండి ఎవరూ చేజారకుండా అక్కడే వ్యూహరచన మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. ఇకపై ఒక్క ఎమ్మెల్యే కూడా కారు దిగకుండా పకడ్బందీగా స్కెచ్ వేసినట్లు చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రలోభాలకు ఎవరూ తలొగ్గొద్దని? భవిష్యత్ మళ్లీ బీఆర్ఎస్‌దేనని ఎమ్మెల్యేలకు భరోసా ఇస్తున్న హరీశ్ రావు? పార్టీని వీడనున్నారని అనుమానం ఉన్న వారితో బాలిలోనే ప్రత్యేకంగా చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. హరీశ్ రావు భరోసాతో అటూ ఇటుగా ఉన్న ఎమ్మెల్యేలు సైతం కారులోనే కొనసాగతామని చెప్పినట్లు తెలుస్తోందిఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి కుమారుడి వివాహం కోసం హరీశ్‌రావుతో పాటు మెజారిటీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెళ్లినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేలతో ప్రత్యేకంగా చర్చించిన హరీశ్ రావు కాంగ్రెస్ ఎన్నికల హామీలు అమలు చేయలేదని?. ఇప్పటికే ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకతతో కనిపిస్తున్నందున పార్టీ మారి తప్పు చేయొద్దని ఎమ్మెల్యేలకు నచ్చజెబుతున్నట్లు సమాచారం.ఇక మరోవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కోసం కండువాలు తెప్పించిన కాంగ్రెస్ నేతలు.. ఎమ్మెల్యేలు బాలి నుంచి ఎప్పుడు తిరిగి వస్తారా? అని ఎదురుచూస్తున్నట్లు చెబుతున్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్‌కు 28 మంది ఎమ్మెల్యేలు ఉండగా, వీరిలో 16 మందిని ఎలాగైనా లాగేసి విలీనం చేసుకునేందుకు కాంగ్రెస్ ప్లాన్ చేస్తోంది. ఐతే కాంగ్రెస్ కలలు ఫలించే పరిస్థితి లేదని బీఆర్ఎస్ చెబుతోంది. పార్టీ అగ్రనేతలు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులతోపాటు మాజీ మంత్రులు ప్రశాంత్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వంటి వారిని టచ్ చేయలేరని? ఇలా పార్టీకి విధేయంగా సుమారు 15 మంది ఉన్నట్లు చెబుతున్నారు. మిగిలిన ఆరేడుగురు ఊగిసలాటలో ఉన్నా? ఆపరరేషన్ బాలి తర్వాత వారు కూడా కారు దిగేందుకు సుముఖంగా లేరని తెలుస్తోంది.

## సంపాదకీయం

# ‘స్మార్ట్ సేద్యం’ ప్రోత్సహించాలి!

వ్యవసాయంలో యాంత్రీకరణకు తోడుగా, సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న కృత్రిమ మేధ (ఏఐ) ఉపయోగించి సాగును ‘స్మార్ట్’గా, లాభసాటిగా మార్చుతున్నాయి. సంప్రదాయ విధానాలకు ఈ ఆధునిక విధానాలకు మధ్య అంతరాన్ని పూడుస్తూ మొత్తంగా సాగులో విప్లవాత్మక మార్పులు తేవడానికి రంగం సిద్ధమౌతోంది.స్మార్ట్ వ్యవసాయానికి సమాచార వ్యవస్థ (ఇన్ఫర్మేషన్ సిస్టమ్) పునాది వంటిది. వివిధ రకాల నేలల లక్షణాలు, ఆయా నేలల్లో పండే పంటలు, వాతావరణ పరిస్థితులు, పంటలను ఆశించే చీడపీడలు, దిగుబడులు వగైరా సమస్త సమాచారాన్ని సేక రించి భద్రపరుస్తారు. ఎటువంటి సాంకేతిక ఆవిష్కరణలకైనా ఈ డేటానే కీలకం కాబట్టి, ఈ విభాగంలో సాధ్యమైనంత ఎక్కువ సమాచారం సేకరించడం ప్రధానం. ఇలా సేకరించిన సమా చారం ఆధారంగానే ప్రస్తుతం రైతులు వినియోగిస్తున్న అనేక యాప్‌లు పనిచేస్తున్నాయి, పలు ఆగ్రి-టెక్ ఉత్పత్తులు అందుబాటులోకి వస్తున్నాయి. వ్యవసాయం ఆరుగాలం శ్రమతో కూడుకున్న అత్యంత పురాతనమైన వృత్తి. అయితే పట్టణీకరణ, ఉపాధి రంగాలలో మార్పుల కారణంగా సాగుభూమిలో తగ్గుదలతో పాటు, మానవ వనరుల లభ్యత తగ్గుతోంది. కూలీలకు అయ్యే ఖర్చు భారీగా పెరగడమే కాకుండా, వారి లభ్యతను బట్టి వంతుల వారీగా పనులు చేపట్టాల్సిన పరిస్థితుల వల్ల వ్యవసాయ పనులు ఆలస్యం అవుతున్నాయి. ఈ సమస్యల నేపథ్యంలో యాంత్రీకరణ రైతుకు ప్రత్యామ్నాయంగా మారింది. ఆధునిక యంత్ర పరికరాలు రైతుకు ఖర్చును, శ్రమను తగ్గిస్తూ సాగును లాభసాటిగా, సులభతరంగా మారుస్తున్నాయి. చిన్న చిన్న భూకమతాలు, సారహీనమైన నేల, పెరుగుతున్న చీడపీడలు, వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులు వ్యవసాయ భవిష్యత్తుకు పరీక్షగా మారాయి. కాబట్టి కొత్త కొత్త సాంకేతికలను రైతులకు పరిచయం చేయడం ద్వారా తక్కువ వనరులతో ఎక్కువ ఉత్పాదకత సాధించడం నేటి అవసరం.పంటల నిరంతర పర్యవేక్షణ వ్యవసాయంలో అత్యంత ప్రధానమైన అంశం. రైతు అనునిత్యం పంటలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అవసరమైనప్పుడు నీరు, ఎరువులు, తెగులు సోకినప్పుడు క్రిమిసంహారక మందులు వాడి పంటలను కాపాడుకుంటాడు. కానీ సాంప్రదాయ వ్యవసాయంలో పంటను సూక్ష్మంగా పరిశీలించే అవకాశం లేక సాధారణంగా ఎరువులను, క్రిమిసంహారక మందులను అవసరాన్ని బట్టి కాకుండా, ఒక నిర్ణీత సమయం ప్రకారం పొలం అంతా చల్లేస్తుంటారు. అలాగే ఖచ్చితంగా పంటకు అవసరమైనప్పుడు కాకుండా, నీటి లభ్యతను బట్టి కాస్త అటూ ఇటుగా నీరు పెట్టడం కూడా తరచుగా జరుగుతుంది. అవసరానికి మించి రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడటం వల్ల వృథా ఖర్చుకు తోడు భూమి కూడా కలుషితం అవుతోంది. కృత్రిమ మేధతో పనిచేసే క్రాప్ మానిటరింగ్ పరికరాలు, పొలంలో మొక్కలన్నింటిని నిశితంగా స్కాన్ చేసి ఏ ఒక్క మొక్కకి తెగులు సోకినా సమాచారం అందించే ఏఐ కెమెరాల వంటి ఆధునిక సాంకేతిక పరికరాలను వినియోగించి సాగును స్మార్ట్‌గా మార్చే ఈ విధానాన్నే “ప్రిషిషన్ అగ్రికల్చర్” అంటున్నారు. ఒకప్పుడు వ్యవసాయంలో ప్రతి పనీ పూర్తిగా మనుషులే చేయాల్సి వచ్చేది. ఇప్పుడు దాదాపు మానవరహితంగా పనులన్నీ చేసేందుకు యంత్రాలు అందుబాటులోకి వచ్చాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, మెషిన్ లెర్నింగ్ లాంటి సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం “స్మార్ట్”గా మారుతోంది. ఏఐ తోడ్పాటుతో వర్షాలు ఎప్పుడు పడతాయో ముందుగానే తెలుసుకుని తదనుగుణంగా పంట వేసుకోవచ్చు, అలాగే నేలలో ఏయే పోషకాలు లోపించాయో తెలుసుకుని వాటిని మాత్రమే భర్తీ చేసేలా ఎరువులు వాడి అనవసర ఖర్చు నివారించవచ్చు. డ్రోన్లకు కెమెరాలు అమర్చి ఫోటోలు, వీడియోలు తీస్తూ శాటిలైట్ సాయంతో మొత్తం క్షేత్రాన్ని సర్వే చేయవచ్చు. పొలంలో మొక్కలన్నిటిని నిశితంగా స్కాన్ చేసిన తాజా సమాచారన్ని ఏఐ కెమెరాలు అందించడం వలన అవసరమైన చోట మాత్రమే క్రిమి సంహారకాలను వాడి వృథాను అరికట్టవచ్చు. అలాగే ఏఐ సెన్సార్లతో పనిచేసే క్రాప్ మానిటరింగ్ పరికరాల సమాచారాన్ని అనుసరించి ఏ సమయంలో ఎంతనీరు అవసరమో.. అంతే నీటిని వాడి గరిష్ట ఫలితాలు పొందుతున్నారు. ప్రపంచమంతా డిజిటలైజేషన్ మార్గం పట్టినప్పుడు ప్రధానరంగమైన వ్యవసాయం కూడా అదే మార్గం అనుసరించక తప్పదు. మన దేశంలో ఉన్న సుమారు 1500 అగ్రి-టెక్‌కు సంబంధించిన అంకుర పరిశ్రమలు ఎన్నో రకాల యంత్రాలను తయారు చేస్తున్నాయి. వ్యవసాయ మార్కెట్లో ఏఐ వాటా 2023 నుంచి 2028 వరకు ఏటా 23.1 శాతం చొప్పున పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. సాంకేతికతను ఎంతగా ఉపయోగించుకుంటే అంతగా శ్రమ, సమయం కలిసి రావడంతో పాటు, వనరులు పూర్తిస్థాయిలో ఉపయోగపడి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించే అవకాశం ఉంది. అయితే వ్యవసాయమే ప్రధాన జీవనాధారమైన మన దేశంలో, అభివృద్ధి చెందిన ఇతర దేశాలతో పోలిస్తే.. యాంత్రీకరణ ఆశించిన స్థాయిలో లేదు. ప్రధానంగా యంత్ర పరికరాలు అందుబాటులో లేకపోవడం, అన్నదాతలు సొంతంగా కొనుగోలు చేయలేని స్థాయిలో ధరలు ఉండడం దీనికి కారణం. సాగులో ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకోవడానికి పెద్ద మొత్తంలో అవసరమయ్యే పెట్టుబడి సమకూర్చుకోవడం రైతులకు భారంగా మారుతోంది. ఈ పరిస్థితిని అధిగమించడానికి ప్రభుత్వాలు రాయితీపై అగ్రి-టెక్ ఉత్పత్తులను రైతులకు అందించాలి. భారత్‌లో సుమారు 13 కోట్ల మంది సభ్యులతో లక్షకు పైగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు (పిఎసిఎస్) ఉన్నాయి. వచ్చే ఐదేళ్లల్లో అదనంగా మరో రెండు లక్షల పిఎసిఎస్‌లను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్షిస్తోంది. దేశంలో పదివేల వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలను (ఎఫ్‌పిఓ) నెలకొల్పాలని లక్ష్యంగా పెట్టుకుని ఇప్పటికే 8,500 ఎఫ్‌పిఓలను ప్రారంభించారు. జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంక్ (నాబార్డ్) ఒక శాతం సబ్సిడీ రేట్లపై పిఎసిఎస్‌లకు రీఫైనాన్సింగ్ సౌకర్యం కల్పిస్తుంది. కాబట్టి రైతు ఉత్పత్తి సంఘాలు, సహకార సంఘాలు రైతులకు అవసరమైన సాంకేతిక పరికరాల కొనుగోలుకు తక్కువ వడ్డీపై రుణాలు ఇవ్వాలి.

# అసమాన స్వాతంత్ర్య యోధుడు

భారతదేశ స్వాతంత్ర్య సమరంలో అహింసా మార్గంలోనే మాత్రమే కాదు పోరాట (సాయుధ) మార్గంనూ బ్రిటర్లపై పోరాడుదామని పిలుపిచ్చిన సమర సేనాని నేతాజీ సుభాష్. వలస వాదాన్ని ప్రతిఘటించడంలో ధైర్యంగా పోరాడటం చేయడంలో సుభాష్ చంద్రబోస్‌కు చేసిన కృషి అపూర్వం, అనన్య సామాన్యం, అజరామరం.ఇండియన్ సివిల్ సర్వీసెస్ కు ఎంపికైనప్పటికీ తృణప్రాయంగా ఉద్యోగాన్ని వదులుకొని దేశానికి స్వాతంత్ర్యం తేవడమే ప్రథమ కర్తవ్యం అని ఉద్యమం లోకి అడుగుపెట్టిన స్వాతంత్ర్య పిపాసి. భారతీయుడు గౌరవప్రద జీవితాన్ని గడపేలా చేసేందుకు తనను తాను కట్టుబడి ఉన్న ఒక అద్భుతమైన వ్యక్తి. ‘ఆజాద్ హిందూ ఫైజ్’ ను స్థాపించి భారత్ కు స్వాతంత్ర్యం తీసుకు రావడంలో కీలకపాత్ర వహించాడు. స్వాతంత్ర్యం రావాలంటే సొంత సైన్యంతో పాటు ఇతర దేశాల సహకారం కూడా అవసరమని భావించాడు. సుభాష్ బాబు మేథో పరాక్రమం, సంస్థాగత నైపుణ్యాలకు కూడా ప్రసిద్ది చెందారు. ప్రతి భారతీయుడు గౌరవప్రదమైన జీవితాన్ని గడపేలా చేసేందుకు గాను తనను తాను కట్టుబడి ఉన్న ఒక అద్భుతమైన వ్యక్తి. సుభాష్ బాబు మేథో పరాక్రమం, సంస్థాగత నైపుణ్యాలకు కూడా ప్రసిద్ది చెందారు. 2021నుండి నేతాజీ జన్మదినమైన జనవరి 23న ప్రతి సంవత్సరం అంతర్జాతీయ స్థాయిలో ‘పరాక్రమ దివస్’గా జరపాలని కేంద్రం ప్రభుత్వం నిర్ణయించింది. భారత దేశానికి స్వాతంత్ర్యం రావడానికి అహింస మార్గంలో గాంధీ మార్గంలో కొందరు నాయకుల పోరాటం ఎంత ముఖ్యమో, సుభాస్ బోస్ పోరాట పటిమ అంతే ప్రధానం. తన జీవితంలో స్వార్థం లేకుండా దేశ స్వాతంత్ర్య సాధనే పరమార్థం గా, 12 దేశాలు తిరిగి అతి పెద్ద సైనిక బలగాన్ని ఏర్పాటు చేసి బ్రిటీష్ సామ్రాజ్యానికి వణుకు పుట్టించిన ఒక గొప్ప యుద్ధ వీరుడు సుభాష్ చంద్రబోస్. నివృత్తి కాని సందేహంగా ఆయన అదృశ్యం జరగక పోయి ఉంటే 1947 కంటే రెండు సంవత్సరాల ముందే స్వాతంత్ర్యం వచ్చి ఉండేదని చాలా మంది నమ్ముతారు. సుభాష్ చంద్రబోస్ జనవరి 23, 1897 లో ప్రభావతి దేవి, జానకి నాద్ బోస్ దంపతులకు కటక్ లో జన్మించాడు. బాల్యం నుండే ఎక్కడ అన్యాయం జరిగిన ఎదురు నిలిచి అడిగేవాడు. ఇంటర్ చదివే రోజుల్లో “స్వేచ్ఛా సేవ సంఘ్” అనే సంస్థ ఏర్పాటు చేసి యువకులకు సమాజ సేవ, ధ్యానం, మానసిక ఆరోగ్యం కోసం వ్యాయామం వంటి అనేక అంశాల పైన ఉపన్యాసాలు ఇచ్చేవాడు. బోస్ కు స్వామి వివేకానంద అంటే ఎంతో ఇష్టం. ఇక 1919లో ఇండియన్ సివిల్ సర్వీసెస్ ఉత్తమ ర్యాంక్ సాధించి శిక్షణ కోసం ఇంగ్లాండ్ వెళ్ళాడు. 1920 లో ఇంగ్లాండ్ లో జరిగిన పరీక్షలో మెరిట్ లో ఉత్తీర్ణుడైనాడు. అయితే జలియన్ వాలా భాగ్ వార్త తెలిసిన అతడికి మనసులో ఆవేదన కలిగి దానిని మధ్యలోనే వదిలేసి 1921 లో ఇండియా తిరిగి వచ్చాడు. తరువాత గాంధీజీ కలిసి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ లో చేరాడు. చిత్తరంజన్ దాస్ వద్ద పనిచేసే వాడు. ప్రిన్స్ ఆఫ్ వేల్స్ భారత దేశానికి వచ్చినప్పుడు నిరసన తెలిపినందుకు ఆర్నెల్లు జైలు శిక్ష విధించారు. ఇక అయన జైలు నుండే కలకత్తా శాసన సభకు ఎన్నికయ్యాడు. జైలులో నిరాహార దీక్ష వల్ల ఆరోగ్యం క్షీణించడం చూసి బ్రటిష్ ప్రభుత్వం కొన్ని ఆంక్షలు విధిస్తు ఆయనను విడుదల చేసింది. ఆ తర్వాత బెంగాల్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, అఖిల భారత కాంగ్రెస్స్ సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. అలా దేశమంతా పర్యటిస్తూ ఆయన చేసే ప్రసంగాలకు లక్షలాది మంది ప్రేరితులయ్యారు. ఉప్పు సత్యాగ్రహ సమయంలో బోస్ ను




నిర్బంధించడం కాకుండా దేశ బహిష్కరణ కూడా చేసారు. ఆ సందర్భంలో అయన యూరప్ లో పర్యటించి హిట్లర్, ముస్సోలిని వంటి మహనీయులను కలిసాడు. అయితే బోస్ హిట్లర్ ని కలసిన సందర్భంలో ఒక సంఘటన జరిగింది. హిట్లర్ కోసం వేచి చూస్తుండగా ఒక వ్యక్తి వచ్చి విషయం ఏమిటి అని అడుగగా నేను మీ బాస్ హిట్లర్ తో మాట్లాడాలని జవాబిచ్చాడు. అయితే కొద్దిసేపటికి వచ్చిన హిట్లర్ బోస్ తో చర్చలు చేసి వెళుతుండగా నీ వద్దకు “ముందుగా వచ్చిన వ్యక్తి హిట్లర్ కాదని నీకెలా తెలిసింది అని ప్రశ్నించిగా, నా భుజాన్ని తట్టే ధైర్యం హిట్లర్ కు తప్ప మరెవ్వరికీ లేదని” ఆయన జవాబిచ్చాడు. అయితే 1934 వ సంవత్సరంలో సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొని జైలు పాలై, ఆరోగ్యం దెబ్బతినడంతో చికిత్స నిమిత్తం ఆయనని ఆస్ట్రియాకు తరలించారు. ఇలా ఆస్ట్రియలో చికిత్స పొందుతున్న ఆయన యూరప్‌లో ఉన్న భారతీయ విద్యార్థులను ఏకం చేసి, వారు స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొనేలా చేయాలని బోస్ భావించాడు.“ద ఇండియన్ స్ట్రగుల్” అనే పుస్తకం రాసే సందర్భంలో ఇంగ్లీష్ వచ్చి టైప్ చేయగలిగే ఒక వ్యక్తిగా పరిచయమైన 23 ఏళ్ల ఎమిలీ షెంకెల్ అనే ఆస్ట్రియా యువతిని తన సహాయకురాలిగా నియమించు కోగా, ఎమిలీ 1934 జూన్ నుంచి బోస్‌తో కలిసి పని చేయగా, వారి మధ్య ప్రేమ చిగురించిందని చెపుతారు. స్వాతంత్ర్యం తప్ప వేరే ఆలోచన లేని బోస్ 1934-36 లో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు అయినాక దేశమంతా తిరుగుతూ తన ఉపన్యాసాలతో దేశంలోనే అత్యంత ప్రజాధారణ కలిగిన నాయకుడయ్యాడు. ఇలా గొప్ప నాయకుడిగా ఉన్న సమయంలో కాంగ్రెస్ లో అంతర్గతగా జరిగిన కుట్రల కారణంగా 1939 లో ఆయనను కాంగ్రెస్ నుండి బహిష్కరించారు. ఆ తరువాత వెంటనే ఫార్వర్డ్ బ్లాక్ అనే పార్టీ ని స్థాపించి దేశం అంతటా పర్యటించగా ఆయనకి మద్దతుగా కొన్ని లక్షల్లో జనాలు అయన వెంట నడిచారు. ఇలా ఉద్యమ కారుడిగా ప్రజల్లో చైతన్యం నింపుతుండగా 1941 అరెస్ట్ చేసి తప్పనిసరి పరిస్థితుల్లో విడుదల చేసి గృహ నిర్బంధంలో ఉంచారు. కానీ అయన పథకం ప్రకారం హమ్మద్ జియా ఉల్ హక్ అనే మారు పేరుతో పాస్ పోర్ట్ సంపాదించి తప్పించుకుని తన వ్యక్తి గత సేవకుడు భగత్ రామ్ కు రహమత్ ఖాన్ అని పేరు పెట్టి కాబుల్ కి వెళ్ళాడు. అక్కడ ఉత్తం చంద్ మల్హోత్రా అనే వ్యాపారి ఆయనకి ఆశ్రయం కల్పించగా అక్కడ ఉంటూనే రష్యా, జర్మని, ఇటాలి దేశ రాయబారులతో మంతనాలు చేసాడు. 1941 మార్చ్ 18 న అక్కడి నుండి ఒర్లాండ్ అనే మారు పేరుతొ సమర?ండ్, మాస్కో ల మీదుగా బెర్లిన్ చేరుకొని జపాన్, ఇటలి, జెర్మని లకు చెందిన సైన్యాధికారులను కలుసు కున్నాడు. ఇలా చేరుకున్న బోస్ ను వారు స్వతంత్ర భారత రాయబారిగా గుర్తించారు. ఆ తరువాత బోస్ అక్కడే ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించాడు. 1941 ఫిబ్రవరి 27 న బోస్ రేడియోలో ఇచ్చిన ప్రసంగం యావత్ దేశాన్ని కదిలించింది. ప్రపంచ యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో జపాన్ లోని ఆజాద్ హింద్ ఫౌజ్ సభ్యులు బోస్ ను అక్కడికి ఆహ్వానించగా 45 రోజుల పాటు జలాంతర్గామిలో ప్రయాణించి అక్కడ మత్సుడ అని పేరు మార్చు కున్నాడు. అక్కడ బోస్ ఇచ్చిన స్ఫూర్తిదాయకమైన ఉపన్యాసాలతో హింద్ ఫౌజ్ లో తండోప తండాలుగా సైనికులు చేరారు. ఇక్కడ మహిళలకు ప్రత్యేకంగా ఝూన్సీ లక్ష్మీ బాయి రెజిమెంట్ ను ఏర్పాటు చేసి మహిళలకు యుద్ధ శిక్షణ నివ్వడం మొదలు పెట్టారు. ఇలా ఎంతో శక్తివంతమైన సైన్యాన్ని తయారుచేసి చలో ఢిల్లీ అనే నినాదంతో ప్రత్యక్ష యుద్దానికి దిగి జపాన్ సహకారంతో ఇంఫాల్, అండమాన్, నికోబార్ లను జయించి అక్కడ స్వతంత్ర భారత పతాకాన్ని ఎగురవేసి ముందుకు సాగుతుండగా ఆయనకి కష్టాలు మొదలయ్యాయి. తనకు అండగా నిలిచినా జపాన్ దేశం యుద్ధంలో ఓటమికి చేరువైంది. ఇక బర్మాలో వరదల కారణంగా ఆరోగ్యం క్షీణిస్తూ అనేక మంది సైనికులు మరణించారు. ఆ సమయంలో రష్యా దాడికి దిగి, అణుబాంబు వేయడంతో జపాన్ అతలాకుతలం అయింది. అప్పటివరకు తనకు అండగా ఉన్న జపాన్ అలా అవ్వడంతో బోస్ నిస్సహాయు డైనాడు. ఆ తరువాత సింగపూర్, రంగూన్ సైనిక దళాలకు బ్రిటిష్ దళాలు దగ్గరయ్యాయి. 1945వ సంవత్సరం ఆగస్టు భారత జాతీయ సైన్యానికి సహకరించిన జపాన్ సైనిక దళాలు బ్రిటిష్ సైనిక దళాలకు శరణుజొచ్చాయి. దీనితో నేతాజీ సింగపూర్‌ను వీడి వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. 1945 ఆగస్టు 18 వ తేదీన తైపీలో జరిగిన విమాన ప్రమాదంలో అయన మరణించి నట్లుగా రేడియో లో ప్రకటించారు.ఇక తైవాన్ కి సంబంధించిన ఎయిర్ క్రాష్ లో చంపేశారని కొందరు, ఆగస్ట్ 1945 తర్వాత నేతాజీ రష్యాలో ఉన్నాడని చెప్పడం వల్ల అతను చనిపోలేదని మరికొందరు, సుభాష్ చంద్రబోస్ మారువేశంలో మన దేశం లోనే ఉన్నాడని ఇలా ఎన్నో రకాలుగా చెప్పుకునేవారు. సైన్యానికి శిక్షణ ఇచ్చేప్పుడు… “నేను మీకు కేవలం ఆకలి, దాహం, కష్టం, మృత్యువును మాత్రమే ఇవ్వగలను. నాకు మీ రక్తాన్ని ఇవ్వండి. మీకు స్వతంత్రాన్ని ఇస్తాను”… అని సైన్యంలో విశ్వాసాన్ని చిగురించేలా చేసేవాడు. దేశం కోసం ఎవరు చేయని విధంగా అహింస వలన కాదు, పోరాడితేనే స్వాతంత్ర్యం వస్తుందని కట్టు బట్టల్తో జపాన్ వెళ్లి ఇండియన్ ఆర్మీని సిద్ధం చేసి బ్రిటిష్ సైన్యానికి గుండెల్లో రైళ్లు పరిగెత్తించి చివరికి స్వాతంత్ర్య చూడ కుండానే కనుమరుగైన యోధుడు బోస్. నేతాజీ సుభాస్ చంద్రబోస్ యొక్క విలువైన వారసత్వాన్ని, చరిత్రను పరిరక్షించడానికి భారత ప్రభుత్వం అనేక రకాల చర్యలను చేపట్టింది. న్యూఢిల్లీలోని ఎర్రకోట వద్ద నేతాజీపై మ్యూజియం ఏర్పాటు చేశారు. దీనిని 23.01.2019న ప్రధాని ప్రారంభించారు. దేశంలో చారిత్రాత్మక విక్టోరియా మెమోరియల్ భవనంలో కోల్‌కతాలో నేతాజీపై లైట్ అండ్ సౌండ్ షో శాశ్వత ప్రదర్శన ఏర్పాటు చేయడానికి ప్రణాళిక చేయ బడింది. అండమాన్, నికోబార్‌లోని 3 ద్వీపాలకు పేరు మార్చి ప్రధాని మోదీ రాస్ ద్వీపానికి నేతాజీ సుభాష్ “చంద్రబోస్ ద్వీపంగా” పేరు మార్చారు.

# పాఠశాలల్ని ఉన్నతీకరించాలి!

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ప్రభుత్వ పాఠశాల విద్యారంగం దశను, దిశను మార్చడానికి ప్రయత్నించడం అభినందించదగ్గ అంశం. అందులో భాగంగా గత కొన్నేళ్లుగా నిలిచిపోయిన ప్రమోషన్లు, బదిలీలు ప్రక్రియను కొనసాగించడం ద్వారా సుమారు ముప్పైవేల మంది టీచర్లకు పదోన్నతి కల్పించడం ప్రభుత్వ విద్యారంగ చరిత్రలో చారిత్రాత్మకమైనది. అందుకు ప్రత్యేకంగా కృషిచేసిన అధికార వర్గ కృషికి కృతజ్ఞతలు తెలుపవలసిందే. ఈ సందర్భంగా ఆయా ఉపాధ్యాయ సంఘాల స్వార్థ చింతన వల్ల అతీగతీ లేకుండా ఆగిపోయిన కామన్ సర్వీస్ రూల్స్ అంశం గూర్చి, అటు ప్రభుత్వ ఇటు పంచాయతీరాజ్ యాజమాన్యాల నాయకులు టీచర్లు ప్రభుత్వ విద్యారంగం ఎదుర్కొంటున్నటు వంటి సంక్షోభ స్థితిని గుర్తిస్తూ ‘సొంత లాభం కొంత మానుకుని’ పాఠశాలల అభ్యున్నతికి తోడ్పడవలసి ఉన్నది.

ఇన్ని వేల ప్రమోషన్లు ఇచ్చినా వేలాదిమంది బదిలీలు జరిగినా పాఠశాల విద్యారంగంలో పర్యవేక్షణ లేకపోవడం వల్ల మొత్తం విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా కొనసాగుతున్నది. 500కు పైగా మండల విద్యాధికారి పోస్టులు 60కి పైగా డిప్యూటీ డిఇఓ పోస్టులు, 30 దాకా జిల్లా విద్యాశాఖ అధికారుల పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రభుత్వ విద్యారంగ నానాటికి పర్యవేక్షణ లేమితో కునారిల్లిపోతున్న వాస్తవాన్ని ఉపాధ్యాయ సంఘాలు గుర్తించవలసి ఉన్నది. అందుకు ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని ఈ ఖాళీలతో పాటు డైట్ లెక్చరర్స్, జేఎల్స్, ప్రమోషన్లకు సంబంధించిన అంశాలను కూడా పరిష్కరించాల్సి ఉన్నది. అట్లాగే పర్యవేక్షకులు లేరన్న కారణంతో పదోన్నతి పొందిన టీచర్లు తమ విద్యుక్త ధర్మాన్ని విస్మరిస్తే తాము పొందుతున్న జీతాలకు తమ బడిలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందలేకపోతున్న పిల్లలకు ద్రోహం చేస్తున్నట్లే. ఇన్నివేల ప్రమోషన్స్ ఇచ్చామని ప్రభుత్వం, ప్రమోషన్లు వచ్చాయని సంతోషంలో టీచర్లు… విద్యారంగం ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను గుర్తించక పోతే విద్యార్థుల భవిష్యత్తుకు ద్రోహం చేసిన వాళ్లు అవుతారు. పదిమంది పిల్లలు లేని బడిలో కూడా ఓ ఉపాధ్యాయున్ని, 50 మంది పిల్లలు లేని హైస్కూల్లో ఓ హెడ్మాస్టర్‌ని సబ్జెక్టుకు టీచర్‌నిచ్చినా విద్యార్థుల సంఖ్య పెరగకపోవడానికి, ఉన్నతమైన ఫలితాలు రాబట్టలేకపోవడానికి కారణాలను ఈ సందర్భంగా అన్వేషించవలసి ఉన్నది. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం అమలు చేయకపోవడం వల్ల విద్యార్థుల సంఖ్య తరిగిపోతున్నదని వాపోయిన ఉపాధ్యాయ సంఘాలు.. నేడు అన్ని పాఠశాలలు ఇంగ్లీష్ మీడియంగా మారినప్పటికీ ఇవ్వాళ గత సంవత్సరాల కంటే భిన్నంగా విద్యార్థుల సంఖ్య తగ్గటానికి తగిన కారణాలను అన్వేషించవలసి ఉన్నది. ఇటీవల అసర్ నివేదిక ప్రకటించినట్లుగా కనీసం 8వ తరగతి విద్యార్థులు ఐదవ తరగతికి, ఐదవ తరగతి విద్యార్థులు రెండవ తరగతికి సంబంధించిన కనీస సామర్థ్యాలను పొందలేకపోతున్నారని ప్రకటించింది. గతంలో జరిగిన నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే కూడా విద్యార్థుల కనీస సామర్థ్యాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేయలేదు. పదేళ్ల తెలంగాణ ఆవిర్భావం తర్వాత తెలంగాణ రాష్ట్రం విద్యారంగంలో 27వ స్థానంలో ఉందని నివేదికలు ప్రకటించడం ఆందోళన కొలిపే అంశం. ఇందుకు టీచర్లను నిందించడం ఒక కారణం అయితే, ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యా విధానాలు మరొక కారణమని స్పష్టమవుతున్నది. గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గటానికి పాఠశాల మీద పర్యవేక్షణ లేమితో పాటు, ఒక్క టీచరు నాలుగైదు తరగతులు బోధించలేని స్థితి, గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో కనీస వసతులలేమి, కనీసం బ్లాక్ బోర్డ్‌కు నల్ల రంగు వేయించలేని, గోడలకు తెల్ల సున్నాలు కొట్టలేని దుర్గతిలో పాడుబడ్డ భవనాల్లా ప్రభుత్వ బడులు ఉండటం ఒక కారణం. పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించిన అంగన్వాడీ కేంద్రాలు కేవలం పిండి బడులుగా పాఠశాలకు దూరంగా కొనసాగడం, వాటిని స్థానిక పాఠశాలలకు అనుసంధానం చేస్తూ ప్రాథమిక విద్యను పరిపుష్టం చేయవలసి ఉన్నది. అరకొరగా ఇవి ఉన్నచోట కూడా విద్యార్థుల సంఖ్య లేకపోవడానికి మండల కేంద్రాల నుండి ఊర్లలోకి వచ్చే ప్రైవేటు పాఠశాలల బస్సులు పిల్లల్ని గద్దల్లా ఎత్తుకెళ్లడం కొనసాగుతున్నది. ఇందుకు పరిష్కారంగా ప్రైవేటు పాఠశాలలను నియంత్రించడం, ఏ గ్రామంలోని పిల్లలు ఆ గ్రామంలో చదువుకోవడానికి ప్రైవేటు బస్సులు, బడులు రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంది. గతంలో మన ఊరు- మనబడి పేర ఎంపికైన పాఠశాలలకు నిధులు కేటాయించి అమ్మ ఆదర్శ పాఠశాలలతో పాటుగా వాటిని ప్రభుత్వం ఆలోచిస్తున్న సెమీ రెసిడెన్షియల్‌గా మార్చవలసి ఉన్నది. అందుకు కొనసాగింపుగా బడికి వచ్చే పిల్లలకు ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్నం మంచి భోజనం, సాయంత్రం స్నాక్స్ ఇవ్వడం గూర్చి ఆలోచించాలి. గతంలో నెలకొల్పిన మోడల్ స్కూల్స్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలు విద్యారంగాన్ని మరోవైపు నెట్టివేశాయి. అట్లాంటి ప్రయత్నమే 25 ఎకరాలలో అన్ని హంగులతో ప్రభుత్వం నెలకొల్పుతున్నట్లు చెబుతున్న బడులకంటే ఇప్పటికే ఉన్న పాఠశాలలను అన్ని హంగులతో బలోపేతం చేయడం విద్యార్థులకు ఉపయుక్తంగా ఉంటుంది. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలని మెరుగుపరచాలన్న సంకల్పాన్ని ఆచరణలో చూపించడానికి కృషి చేయవలసి ఉన్నది. దీనికి అనుగుణంగా ప్రమోషన్లు పొంది బదిలీలు చేయబడి కొత్తగా ఉద్యోగాల్లోకొస్తున్న వారితో సహా అధికార యంత్రాంగం ఆయా స్థాయిలో రాజకీయ నాయకులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చదివించే ఒక ప్రక్రియను ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ప్రత్యేక అవకాశాలు కల్పించడం గూర్చి ఆలోచించాలి. అట్లాగే తరగతి గది 4 గోడల మధ్య టీచరు విద్యార్థికి మధ్య జరుగుతున్నటువంటి బోధన అధ్యయనంలో చేయవలసిన మార్పుల గురించి ఎస్‌సిఆర్‌టిలు, డైట్లు విస్తృతంగా పరిశోధనలు జరపాలి. మొత్తం ఇంగ్లిషులోనే బోధన కంటే కనీసం ప్రాథమిక స్థాయి వరకు తెలుగు మీడియంలో పటిష్టమైన పునాదిని ఏర్పరచడానికి విద్యావ్యవస్థను సంస్కరించవలసి ఉంది. ఇప్పుడు తెలంగాణ తరగతి గదుల్లో కొనసాగుతున్నటువంటి, సీసీఈ మోడల్‌లో విద్యార్థులకు విపరీతమైన రాత పని తప్ప చదవటం కానీ అవగాహన గానీ పెంపొందటం లేదని రుజువు అవుతున్నది. ఎఫ్.ఏ, నాలుగు ప్రాజెకులు అని, పుస్తకాలు లేకున్నా చదువుకున్న పుస్తక సమీక్షలని నిరంతరం రాయడం తప్ప విద్యార్థుల్లో కనీసం రాయడం చదవడంలో వెనుకబడి కనీస సామర్థ్యాన్ని పొందలేని స్థితి అత్యధిక శాతం పాఠశాలల్లో ఉంది. దీన్ని సమీక్షించడం ద్వారా సరిచేయవలసి ఉంది. స్కూళ్లల్లో, పదవ తరగతి బోర్డు ఎగ్జామ్ తప్ప మిగిలిన తరగతులలో పరీక్షల విధానం కానీ బోధన కానీ పర్యవేక్షించకపోవడం, పదవ తరగతి పరీక్షలు కూడా ప్రతి జిల్లా మొదటి స్థానంలో ఉండాలని సంకల్పం తప్ప ఉన్నతమైన ఫలితాలు కావాలన్నా ఆచరణ లేకపోవడం వల్ల కేవలం విద్యార్థులు గ్రేడ్లు పొందే జీవులుగా ఎదుగుతున్నారు.

# చింతపల్లి ఎస్సై యాదయ్యతో ముఖాముఖి



చింతపల్లి మండలంలో శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని చింతపల్లి ఎస్సై బినమోని యాదయ్య తెలిపారు. ఈ సందర్భంగా చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ బీనమోని యాదయ్యతో తెలంగాణ శాసనసభ ప్రతినిధితో ముఖాముఖి.

**ప్రశ్న:** మండలంలో గంజాయి, డ్రగ్స్ తదితర మాదకద్రవ్యాలు సేవిస్తున్నవారిపై చర్యలు తీసుకుంటున్నారా?

**ఎస్సై:** మాదక ద్రవ్యాలు సేవిస్తున్న వారిపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టి యువతను అప్రమత్తం చేసి అవగాహన కల్పిస్తున్నాం.

**ప్రశ్న: మండలంలో శాంతి పద్ధతులు ఎలా ఉన్నాయి?**

**ఎస్సై:** మండలంలో పలు గ్రామాలలో శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయి ఎక్కువ భూమిని తగాదాలు, కొన్నిచోట కుటుంబ కలహాల వల్ల ఘటనలు చోటుచేసుకుంటున్నాయి .వాటిని విచారణ చేసి నియంత్రిస్తున్నాం.

**ప్రశ్న: మండలంలో ఇసుక, మట్టి రవాణాపై చర్యలున్నాయా?**

**ఎస్సై:** అనుమతులు లేకుండా ఇసుక, మట్టి అక్రమంగా తరలించిన వారిపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేయడం జరుగుతుంది.

**ప్రశ్న: మైనర్ బాలురు ద్విచక్ర వాహనాలు అతివేగంతో నడుపుతున్నారు ఎలా నియంత్రిస్తున్నారు?**

**ఎస్సై:** మైనర్ బాలురకు ద్విచక్ర వాహనాలు ఇస్తున్న తల్లిదండ్రులను పిలిచి మందలించి అతివేగంగా వాహనాలు నడుపుతున్న బాలురకు అవగాహన కల్పిస్తున్నాం

**ప్రశ్న: డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నారా?**

**ఎస్సై:** ప్రతిరోజు వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తున్న వాహనదారులపై కేసులు నమోదుచేసి అవగాహన కల్పిస్తున్నాం

**ప్రశ్న: మండల ప్రజలకు మీరు ఇచ్చే సందేశం ఏమిటి?**

**ఎస్సై:** మండల ప్రజలు శాంతి భద్రతలు కాపాడాలని గ్రామాలలో అపరిచిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే అప్రమత్తమై వారి యొక్క సమాచారం పోలీసులకు చేరవేస్తే ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడుతామని, శాంతిభద్రతలకు భంగం కలిగించేవారు ఎంతటి వారికైనా కఠిన చర్యలుతప్పవని చింతపల్లి ఎస్సై బీనమోని యాదయ్య హెచ్చరించారు.

**చింతపల్లి, ఆగస్టు 17 శాసనసభ న్యూస్ ప్రతినిధి**

## ట్రైని డాక్టర్ మౌమిత హత్యను నిరసిస్తూ
# చింతపల్లి చౌరస్తాలో భారీ కొవ్వొత్తుల ప్రదర్శన

మౌమితను అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితులకు వెంటనే ఉరిశిక్ష విధించాలి.

అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీలకతీతంగా కొవ్వొత్తుల ప్రదర్శన



**చింతపల్లి, ఆగస్టు 17 శాసనసభ న్యూస్:** పశ్చిమ బెంగాల్ కోల్‌కతాలోని ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్ మౌమిత పై జరిగిన దారుణం యావత్ దేశ ప్రజలందరిని కదిలించింది. లేడీ డాక్టర్‌పై తొలుత అత్యాచారం చేసి, ఆపై దారుణంగా హత్య చేయడం హృదయ విదారకమైన సంఘటన. ఈనెల ఆగస్టు 9వ తేదీన జరిగిన డాక్టర్ హత్యకు నిరసనగా చింతపల్లి మండల కేంద్రంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తా వద్ద పార్టీలకతీతంగా నాయకులు, యువకులు, యువజన సంఘాలు, మౌమిత చిత్రపటానికి నివాళులర్పించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కుక్కుడపు రామకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు గడుస్తున్నా ఈ దేశంలో మహిళలకు, ప్రాణం పోసే డాక్టర్లకు రక్షణ కరువైందని అన్నారు. ఎలా అయితే పోలీసులకు లాయర్లకు ప్రభుత్వ అధికారులకు తాము వీధుల్లో ఉండగా రక్షణ కల్పిస్తారో అదేవిధంగా డాక్టర్లకు కూడా రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై అత్యాచారం కేసు నమోదు చేసిన పోలీసులు సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారని, ఇప్పుడు ఈ విషయంలో పశ్చిమ బెంగాల్ తోపాటు భారత దేశమంతటా క్యాండిల్ మార్చ్, నిరసనలు చేపడుతున్నారని విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు క్షత్రజ్ఞ రాజు మాట్లాడుతూ బాధితురాలి శరీరంపై గాయాలు ఉన్నాయని, అత్యాచారం చేసిన తర్వాత ఆమెను హత్య చేశారన్నారు. ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలని కోరారు. సాయంత్రం పోస్టుమార్టం ఎందుకు చేశారని ప్రశ్నించారు? కోల్‌కతాలోని ఆర్‌జి కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లోని సిసిటివి ఫుటేజీని పరిశీలించిన తర్వాత సంజయ్ రాయ్ అనే తాత్కాలిక ఉద్యోగిని పోలీసులు అరెస్టు చేశారు. 31 ఏళ్ల గ్రాడ్యుయేట్ మెడికల్ విద్యార్థిని మృతికి సంబంధించిన హత్య కేసుతో పాటు అత్యాచారం కేసు నమోదు చేసి విచారణ చేసి, నిందితునికి ఉరి శిక్ష విధించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆమె రెండు కళ్ళు, నోటి నుంచి రక్తం ,ముఖంపై గోళ్ళ గాయాలు, ప్రైవేట్ భాగాల నుంచి కూడా రక్తస్రావం, ఆమె కడుపు, ఎడమ కాలు%ొ% మెడ, కుడి చేయి, .. .పెదవులపై కూడా గాయాలు ఉన్నాయని నివేదిక పేర్కొందన్నారు. కెమెరాలో నిర్వహించిన పోస్ట్‌మార్టంలో ఇద్దరు మహిళా సాక్షులు, మహిళ తల్లి ఉన్నారు. ఈ నేరం ఆగస్టు 9వ తేదీ తెల్లవారుజామున 3 గంటల నుంచి 6 గంటల మధ్య జరిగినట్లు కోల్‌కతా పోలీసు సీనియర్ అధికారి తెలిపారని అన్నారు. అత్యాచారం, హత్య చేసిన నిందితులకు వెంటనే శిక్ష విధించి మౌమిత కుటుంబానికి తగిన సహాయం ప్రకటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చెన మోని రాములు, క్షత్రజ్ఞ రాజు, వి.కె శ్రీను, నాళ్ల శివకుమార్, పిల్లి వెంకన్న, ఎర్ర వెంకటయ్య, బొడ్డు మహేష్, గొడుగు శీను, సైదులు (వి.ఎస్),సముద్రాల నగేష్, కుకుడాల శ్రీను, శ్రీను (టైలర్), ఉప్పల యాదయ్య, వెన్నం శేఖర్, సోమరాజు ప్రదీప్, గజ్జ అభినవ్, కుక్కుడపు సదానందం, వందనపు ఆంజనేయులు, జల్ద రఘు, కుందేళ్ళ శ్రీశైలం, సోమరాజు సాయి, నల్ల శంకర్, నల్లవెల్లి సదానందం, పాలకూర్ల రాజు, నాగయ్య, గూడెల్లి వెంకటయ్య, జెవి ఎస్, కడారి రవికాంత్, ప్రవీణ్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత జిల్లాగా నల్లగొండ జిల్లాను మార్చడమే ప్రతి ఒక్కరి లక్ష్యం





జిల్లా కలెక్టర్ కసిరెడ్డి నారాయణరెడ్డి. జిల్లా ఎస్పీ.

**చింతపల్లి. ఆగస్టు 17 శాసనసభ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశానుసారం నల్లగొండ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడమే జిల్లా ప్రభుత్వ అధికారుల లక్ష్యమని నల్లగొండ జిల్లా కలెక్టర్ కశిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.. స్వాతంత్ర దినోత్సవ శు భసందర్భంగా చింతపల్లి మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర్ నగర్ గొడకొండ్ల గ్రామంలోని స్థానిక జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని పాఠశాల స్థాయి విద్యార్థని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మత్తు పదార్థాల నిషేధంపై వ్యాసరచన పోటీలను నిర్వహించి మండల, జిల్లా సాయి పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో చింతపల్లి మండల పరిధిలోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల మాల్ వెంకటేశ్వర్ గ్రామానికి చెందిన, పవన్ కిషోర్ ఏడో తరగతి విద్యార్థి మండల స్థాయిలోప్రథమ బహుమతి గెలుచుకునిగా, జిల్లాస్థాయిలో జరిగిన పాటల పోటీలో, ద్వితీయ బహుమతి పొంది జిల్లా కలెక్టర్ కసి రెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకోవడం జరిగింది. అదేవిధంగా పదవ తరగతి విద్యార్థిని శ్రీకృతి ఉపన్యాస పోటీలో మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని పొంది జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగాశనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేసి అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, కృష్ణవేణి, ఎండి అన్వర్, నల్ల నరసింహ, రవీందర్ తదితర అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్నటువంటి దాడులు నిలిపివేయాలి

శంకర్ పల్లి లో హిందూ సంఘాలు నిర్వహించిన బంద్ సంపూర్ణం..

**శంకర్పల్లి :** బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న ఆకృత్యాలకు నిరసనగా హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం రోజున శంకర్పల్లి లో బంద్ నిర్వహించడం జరిగింది. శంకర్పల్లి పట్టణంలోని రామాలయం నుంచి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. చౌరస్తాలో ధర్మ ధ్వజం ఆవిష్కరించారు. బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు జరగడం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. హిందువులపై జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. రాజకీయ పరిణామాలను ఆసరాగా చేసుకుని దోపిడి, దొంగతనాలు, మహిళలపై అగైత్యాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వెంటనే జోక్యం చేసుకొని హిందువులపై జరుగుతున్న దాడులను నిలిపివేయాలని కోరారు. ఈ సందర్భంగా హిందూ సంఘాలు మాట్లాడుతూ భారత దేశం మహాత్మా గాంధీ పుట్టిన గడ్డ అని మహాత్మా గాంధీ అంటే ప్రపంచం మొత్తంలో అహింస వాది అని అందరికీ తెలిసిన విషయమని తెలిపారు. అందుకుగాను మహాత్మా గాంధీ జన్మించినటువంటి ఈ గడ్డపైనే భగత్ సింగ్ లాంటి వీరులు కూడా జన్మించారని కానీ మేము మహాత్మా గాంధీ బాటలో నడవవలసి వస్తుందని తెలిపా రు. ఇతర దేశాలు మా హిందువులపై దాడులు చేస్తే మాకు భగత్ సింగ్ బాట కూడా తెలుసు అని హిందూ సంఘాలు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క హిందువులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరణ

పాఠశాలకు విద్యార్థి న్యాయవాది కృష్ణ





**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 17 శాసనసభ న్యూస్:** తాను చదువుకున్న ఇబ్రహీంపట్నం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు సౌండ్ సిస్టం ను బహుకరించిన పూర్వ విద్యార్థి న్యాయవాది కృష్ణ. ఇబ్రహీంపట్నం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల 2005 పదవ తరగతి పూర్వ విద్యార్థి, ఇబ్రహీంపట్నం తెలంగాణ సాంఘిక గురుకుల పాఠశాలకు సౌండ్ సిస్టం ని స్థానిక పాఠశాల కళాశాల ప్రధాన చార్యులు మెర్సీ వరూధిని, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ లెక్చరర్స్ కనకయ్య,శ్రీనివాస్, హుస్సేన్,కిషోర్,వెంకన్న ఉపాధ్యాయుల సమక్షంలో పాఠశాలకు బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ నేను ఈరోజు న్యాయవాదిగా ఈ స్థాయిలో ఉండడానికి నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ప్రధాన కారణమని నాకు పాఠశాల దేవాలయం లాంటిదని ఉపాధ్యాయులు ప్రత్యక్ష దైవాలు అని అన్నారు. నేను చదువుకున్న పాఠశాల రుణం ఈ రకంగా తీర్చుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులందరూ ఉపాధ్యాయులు చెప్పిన ప్రతి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వారి అడుగుజాడల్లో నడుస్తూ వారు చెప్పిన ప్రతి విషయాన్ని పాటిస్తూ క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. గురుకుల పాఠశాలలో గురువులే మనకు తల్లిదండ్రులుగా ఉంటారని వారిని మన తల్లిదండ్రులుగా భావించి వారికి ఎల్లవేళలా మనం క్రమశిక్షణగా ఉంటూ వారి మార్గదర్శకత్వంలో మన జీవితాన్ని నిర్మించుకోవాలని కోరారు. కొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల మాట వినకుండా ఇష్టానుసారంగా వ్యవహరించి వారికి ఎదురు మాట్లాడి జీవితంలో నష్టపోయిన వాళ్ళు చాలామంది ఉన్నారు అని గుర్తు చేశారు. తల్లిదండ్రులు గురువుల మాటలు విని గొప్ప స్థానంలో ఉండాలని మనమందరం గురువు లను దైవాలుగా భావించాలని కోరారు. విద్యార్థులు ఆటపాటలు విద్యా విజ్ఞానం చదువుతోపాటు అన్ని రంగాలలో ముందు ఉండాలని మన ఉపాధ్యాయులు కోరుకుంటారని వారు చెప్పిన పద్ధతిలో మనం నడుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు కావలి నరసింహ్మ, న్యాయమూర్తి కృష్ణ నాన్న చెన్నయ్య, సింగర్ విష్ణువర్ధన్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి బరిగెల శోభారాణి, అడ్వకేట్ ఇందుమతి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు క్యాంపు కార్యాలయంపై దాడి హేయమైన చర్య

10ఏండ్లు ప్రశాంతంగా ఉన్న రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్న కాంగ్రెస్.

ప్రజలు అన్ని గమనిస్తున్నారు.

దిక్కుమాలిన రాజకీయాలు పక్కన పెట్టి ఇచ్చిన హామీలు అమలు చెయ్యండి.

దాడిని ఖండించిన నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ, ఆగస్టు 17 శాసనసభ న్యూస్:** తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీనాయకులు ఎన్నికల సమయంలో చెప్పిన మాయ మాటలను నమ్మి గెలిపిస్తే ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతగాక వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తున్న బీఆర్ఎస్ పార్టీ వారిపై మరీ ముఖ్యంగా ఒక శాసనసభ్యుడి క్యాంప్ కార్యాలయంపై దాడి చేయడం సిగ్గుచేటని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ నాడు ఇలాంటి సంప్రదాయం కనపడలేదని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్త పద్ధతులను అలవాటు చేస్తున్నారని ఇలాంటి దిక్కుమాలిన రాజకీయాలతో యావత్ దేశానికి ఏం సందేశం ఇస్తున్నారని తెలంగాణ అంటే ఇతర రాష్ట్రాలకు ఉన్న గౌరవాన్ని పోగొడుతున్నారని. ఇలాంటి నీచమైన రాజకీయాలు దిక్కుమాలిన రాజకీయాలు రౌడి రాజకీయాలు పక్కన పెట్టి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసే పని చెయ్యాలని లేదంటే ప్రజలు తరిమి కొట్టే రోజు వస్తుందని ఇప్పటికే ప్రజలలో తీవ్ర వ్యతిరేకం ఉందని ఇప్పటికీ ఇప్పుడు ముఖ్యమంత్రి కానీ మంత్రులు కానీ సెక్యూరిటీ లేకుండా ప్రజల్లోకి వెళ్తే కొట్టే పరిస్థితి ఉందని. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ఇలాంటి దిక్కుమాలిన పనులు మల్లొక్కసారి చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని నల్గొండ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ హెచ్చరించారు.

## హాషిష్ ఆయిల్ డ్రగ్స్ పట్టివేత రిమాండ్ తరలింపు.



**అదిబట్ల, ఆగస్టు 17:(శాసన సభ ):** రాష్ట్ర పోలీసులు ఎంతలా అరికట్టాలని చూస్తున్నప్పటికీ నగరంలో అప్పుడప్పుడూ డ్రగ్స్, గంజాయి పట్టుబడుతూనే ఉంది. డ్రగ్స్, గంజాయి అమ్ముతూనో, కొనుగోలు చేస్తూనో అనేక మంది పోలీసులకు చిక్కారు. దీంతో మరో రకంగా గంజాయి విక్రయానికి తెరతీశారు కేటుగాళ్లు. డ్రగ్స్, గంజాయి కామన్ అనుకున్న వారు.. తాజాగా ఆయిల్ రూపంలో గంజాయిని విక్రయించేందుకు యత్నించి కటకటకాలపాలయ్యారు. అదిబట్ల టిసిఎస్ దగ్గర సుమారు 30 లక్షలు విలువ గల 3.8 లీటర్ల హషిష్ ఆయిల్ డ్రగ్ పట్టుబడింది. డ్రగ్‌ను సరఫరా చేస్తున్న ముగ్గురు నిందితులను అదిబట్ల పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఇన్ స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ వైజాగ్ నుంచి తీసుకువచ్చి ఇంజనీరింగ్ కళాశాలల , సాఫ్ట్ వేర్ ఉద్యోగులకు హాష్ ఆయిల్‌ను ముఠా సరఫరా చేస్తున్నారన్న పక్కా సమాచారంతో ముఠాను పట్టుకున్నామన్నారు. ఆయిల్ సప్లై చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను పట్టుకున్న పోలీసులు మూడు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకున్న పోలీసులు వారిని రిమాండ్ కు తరలించారు .సబ్ ఇన్ స్పెక్టర్లు రాజు, ,వెంకటేష్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు

# గ్రామం కోసం సీఎం క్యాంప్ ఆఫీసుకు పాదయాత్ర

**అదిలాబాద్ :** గ్రామ సమస్యలు తీర్చాలని, గ్రామానికి కనీస రోడ్డు సౌకర్యం కల్పించాలని కలెక్టర్ ముందు రోడ్డుపై పడుకుని నిరసన తెలిపారు పెందూర్ ధర్ము అనే ఆదివాసి నాయకుడు. ఇది గత నెల 6న కుమ్రం భీం జిల్లా కలెక్టర్ వన మహోత్సవం కార్యక్రమానికి తిర్యాణి వెళ్ళినప్పుడు జరిగిన ఘటన. సమస్య తీరుస్తామని కలెక్టర్ చెప్పడంతో ధర్నా విరమించారు. కానీ సమస్య నేటికీ పరిష్కారం కాలేదని మరోసారి రోడ్డెక్కాడు ఆ నేత. తిర్యాణి మండలంలోని మారుమూల గ్రామాల అభివృద్ధి కోసం ఎంతోమంది అధికారులను, ప్రజా ప్రతినిధులను కలిసి వేడుకున్నా చింత తీరడం లేదని విసుగు చెందారు పెందూర్ ధర్ము. ఇక నేరుగా సీఎంనే కలిసి సమస్యలు చెప్పాలని భావించి పోరు తలపెట్టారు. ఆగస్టు 15న గాంధీ వేషధారణ చేపట్టి తిర్యాణి నుంచి హైదరాబాద్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయానికి పాదయాత్రగా బయలుదేరాడు. ఆగస్టు 15 నాడు మొదలుపెట్టిన ధర్ము పాదయాత్రకు గ్రామస్తులు మద్దతు తెలిపారు. స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొని గ్రామంలోని దేవాలయాల్లో పూజలు నిర్వహించి కుమ్రం భీం విగ్రహానికి పూలమాలలు వేసి పాదయాత్రగా స్టార్ట్ చేశారు. ఇప్పుడు ఆ పాదయాత్ర మంచిర్యాల జిల్లా దాటి పెద్దపల్లి జిల్లాలోకి ప్రవేశించింది. శాంతియుత మార్గంలో నడిచేందుకు గాంధీ వేషధారణలో చేతిలో జాతీయ జెండా పట్టుకొని పాదయాత్ర చేస్తున్నారు. దారిపొడవునా ఆయనను ప్రజలు పలకరిస్తూ ఆదరిస్తూ సహాయం చేస్తున్నారు. లక్ష్యం నెరవేరాలని కోరుతున్నారు. రెండో రోజు ధర్ము పాదయాత్ర మంచిర్యాల జిల్లాలో కొనసాగింది. మూడవరోజు మంచిర్యాల నుంచి పెద్దపల్లి జిల్లాలోకి ప్రవేశించింది. తర్వాత కరీంనగర్



అనంతరం సిద్దిపేట మీదుగా వారం రోజుల్లో హైదరాబాద్‌కు చేరుకుంటారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని తిర్యాణి మండలం చాలా వెనుకబడి ఉందని, గ్రామాల్లో రోడ్డు సౌకర్యం లేక గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రోడ్డు మార్గాలు లేక గర్భిణీలు, బాలింతలు మృత్యు వాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు గడిచినా తమ గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదన్నారు. ఇప్పటి వరకు ఎన్నో విధాలుగా ఉద్యమాలు చేశామన్నారు. ఎన్నోసార్లు అధికారులు, ప్రజాప్రతి నిధులు చుట్టూ తిరిగినా పట్టించు కోలేదన్నారు. ఇక వేరే మార్గం లేక ముఖ్యమంత్రినే కలిసి సమస్యలువిన్నవించాలని నిర్ణయించుకున్నట్టు వివరించారు. తిర్యాణి నుంచి హైదారాబాద్‌కు పాదయాత్ర చేయాలనీ నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నారు. హైదారాబాద్ చేరుకున్న తర్వాత సీఎం రేవంత్ రెడ్డిని కలిసి తిర్యాణి మండల సమస్యలు తెలియజేస్తానన్నారు ధర్ము. మారుమూలగ్రామాల్లో రహదారులు, వ్యవసాయ రైతుల బాగు కోసం ప్రాజెక్టు, ఇతర సమస్యలు సీఎంకి వివరిస్తామన్నారు. ఓసారి సీఎం సైతం తమ గ్రామానికి రావాలని ఆహ్వానించబోతున్నట్టు ధర్ము అన్నారు.

# దసరా నుండి స్కిల్ యూనివర్సిటీలో కోర్సుల ప్రారంభం


**హైదరాబాద్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలమేరకు రూపు దిద్దుకున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా పలు రంగాల్లో కోర్సులను దసరా పండగ నుండి ప్రారంభిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. స్కిల్ యూనివర్సిటీ ద్వారా దాదాపు 20 కోర్సులను నిర్వహించాలని గుర్తించడం జరిగిందని, వీటిలో దసరా పండగ నుండి ప్రాధమికంగా ఆరు కోర్సులను ప్రారంభించా లని నిర్ణయించినట్టు తెలిపారు ఈ స్కిల్ యూనివర్సిటీ ప్రారంభం, విధి విధానాల ఖరారు, కోర్సుల ప్రారంభం తదితర అంశాలపై నేడు ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక, పరిశ్రమల శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామ కృష్ణారావు, జయేష్ రంజన్, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, టీజీఐఐసి ఎండి విష్ణు వర్ధన్ రెడ్డి, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొ. వెంకట రమణ, శ్రీని రాజు, వీవీఎల్ఎస్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా సి.ఎస్. శాంతి కుమారి మాట్లాడుతూ, ముచ్చర్ల వద్ద కేటాయించిన 57 ఎకరాల స్థలంలో ఈ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి శంకు స్థాపన చేశారని, ఈ నిర్మాణ పనులు ముగిసేంతవరకు ఈ యూనివర్సిటీ ని తాత్కాలిక భవనంలో



నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇందుకు గాను, ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా గానీ, నాక్ లేదా నిథమ్ లో నిర్వహించనున్నట్టు చెప్పారు. ఇప్పటికే ఈ యూనివర్సిటీ చైర్-పర్సన్ గా ఆనంద్ మహేంద్రను, శ్రీనివాస సి రాజు ను కో-చైర్మన్ గా నియమించడం జరిగిందని అన్నారు.
ఈ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో దాదాపు 140 కంపెనీలు భాగస్వామ్యం కావడానికి ఆసక్తి చూపుతున్నాయని, దాదాపు 20 కోర్సులను ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందించగా, తొలుత స్కూల్ ఆఫ్ ఈ-కామర్స్, లాజిస్టిక్స్ రిటైల్ విభాగంలోనూ సర్టిఫికెట్ కోర్స్ లు, డిప్లొమా కోర్సులను ప్రారంభించనున్నట్టు పేర్కొన్నారు. వివిధ విభాగాల్లో శిక్షణ నిమిత్తం దేశంలోని ప్రముఖ కార్పొరేట్ సంస్థలైన ఎస్బీఐ, నాక్, డాక్టర్ రెడ్డీస్, టీవీఏజీఏ, ఆదానిలు భాగస్వాములుగా ఉండేందుకు అంగీకరించారని వీరితో పాటు సిఐఐ కూడా ముందుకు వచ్చిందని వెల్లడించారు. ఈ యూనివర్సిటీ కి సంబందించిన లోగో ను, వెబ్ సైట్ ను ప్రారంభించేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ యూనివర్సిటీ లో కోర్సు పూర్తి చేసిన వారికి ఆకర్షణీయమైన వేతనంతో కూడిన ఉద్యోగ కల్పనకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు.

# రుణమాఫి పూర్తిగా చేయలేదు దాడులు కొనసాగితే తీవ్ర పరిణామాలు

**హైదరాబాద్ :** తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి హరీష్ రావు ప్రెస్ మీట్ లో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరు దొంగతనం చేసిన దొంగనే దొంగ దొంగ అని బిగ్గరగా అరిచినట్లు ఉంది. రుణమాఫీ ఎగనామం పెట్టీ ఫోజులు కొడుతున్నారు. పాక్షికంగా అమలు చేశారు తప్ప పూర్తిగా చేయలేదు. తప్పు అయ్యింది అని క్షమాపణ అడుగు. రాజీనామా చెయ్యి రేవంత్ రెడ్డి. నోరు పెద్దగా చేసుకొని మాట్లాడితే లాభం ఉండదు. కాంగ్రెస్ రుణమాఫీ కథ ఎట్లుందంటే.. ఎన్కటికి ఎవడో పంచపాండవులు అంటే మంచం కోళ్లవలె.. ముచ్చటగా ముగ్గురు అని చెప్పి రెండు వేళ్లు చూయించాడట. అట్లున్నది కాంగ్రెస్ రుణమాఫీ కథ. అసెంబ్లీ ఎన్నికల సమయంలో డిసెంబర్ 9 సోనియా గాంధీ పుట్టిన రోజు కానుకగా 40వేల కోట్ల రూపాయల రుణ మాఫీ ఏకకాలంలో చేస్తానని ఇదే నోటితో చెప్పిండు. ఏమైంది. డిసెంబర్ 9 మాట తప్పిండు. ఇగ వట్టిగ డేట్లు చెబితే నమ్మరని పార్లమెంట్ ఎన్నికలు గట్టెక్కించుకోవడానికి కనిపించిన దేవుడి మీదల్లా ఒట్లు పెట్టి అదే నోటితో 31వేల కోట్లు ఆగస్టు 15 కల్లా చేస్తానన్నడు. బడ్జెట్ డాక్యుమెంట్ లో 26వేల కోట్లు అని పెట్టిండు. నేను అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రశ్నించిన. మొదట 40వేల కోట్లన్నవు, తర్వాత 31 వేల కోట్లన్నవు, బడ్జెట్ లోనేమో 26 వేల కోట్లు పెట్టినవ్ అని ప్రశ్నించిన. ఏ రైతులను తీసేస్తున్నవ్, ఎందుకు తీసేస్తున్నవ్ అని నిలదీశిన. రైతు రుణమాఫీ, రైతు భరోసా మీద చర్చ పెట్టాలని పట్టుపట్టిన. పెడతా అని చెప్పి ముఖం చాటేసి పారిపోయిండని అన్నారు.అసెంబ్లీ ఎన్నికలప్పుడు 40వేల కోట్లు చెప్పి, తీరా చేసింది ఎంతంటే 17వేల కోట్లు. అంటే 23వేల కోట్లు కోత పెట్టిండు. క్యాబినెట్ మీటింగ్ నాడు, పార్లమెంట్ ఎన్నికల నాడు చెప్పిన 31వేల కోట్లతో పోలిస్తే 14వేల కోట్లు కోత పెట్టిండు. అంటే చెప్పిన సంఖ్యకు సగం కూడా చెయ్యలేదు. లెక్కచేస్తే 46శాతం మంది రైతులకే చేసినట్లు తేలుతున్నది.. పట్టపగలు నట్టనడి బజార్ల నిట్టనిలువున రైతులను ముంచి పారేసినవ్. నువ్వు నిజంగనే రైతు రుణమాఫీ అయ్యిందనుకుంటున్నవా అని నిలదీసారు. రుణమాఫీ చేసిన, రాజీనామా అని రంకెలేస్తున్నవ్ రేవంత్ రెడ్డి.నేను చాలా స్పష్టమైన సవాల్ విసిరిన. ఆగస్టు 15లోపు రైతులందరికి 2లక్షల రుణమాఫీ చేసి, ఆరు గ్యారెంటీల్లోని



బయలుదేరుతా.మా పార్టీ సీనియర్ నాయకులు కూడా వస్తారు.
ముక్కోటి దేవతల్ని, అల్లా, జీసస్ లను వేడుకుంటా.. ఈ పాపాత్ముడు చేసిన తప్పుకు ప్రజలకు కీడు చేయొద్దని వెడుకుంటా..ప్రైమరీ స్కూల్ పిల్లలు కూడా రుణమాఫీ అయ్యిందా లేదా చెబుతరు. ఎంత మంది ఉండే, ఎంత మందికి వచ్చింది సింపుల్. అది చెప్పలేక, సిగ్గులేదని, జాతి అని మాట్లాడుతారు.

13హామీలను సంపూర్ణంగా నెరవేరిస్తే నేను రాజీనామాకు సిద్ధమని ప్రకటించిన. ప్రజలకు నువ్వు ఇచ్చిన హామి నెరవేరితే చాలు.. పదవి ఉంటే ఎంత పోతే ఎంత అనుకున్నా. ఆరు గ్యారెంటీల సంగతి పక్కన పెట్టు, కనీసం రుణమాఫీ మాటను కూడా నెరవేర్చుకోలేకపోయావు. అడ్డంగా దొరికిపోయావని అన్నారు.ఒకవైపు రైతు బంధు రాక, మరోవైపు మీరు రుణమాఫీ చెయ్యక రాష్ట్రంలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం కళ్ళు, చెవులు, నోరు లేనట్లు వ్యవహరిస్తున్నది. దమ్ముంటే రుణమాఫీ మీద శ్వేత పత్రం విడుదల చేయండి. రైతులు ఎందరు, అప్పు ఎవరికి ఉంది. ఎంత డబ్బు ఖాతాల్లో జమ అయ్యింది బయట పెట్టండి. ఒక్క విషయంలో మాత్రం నిన్ను ఒప్పుకోవాలి రేవంత్ రెడ్డి. పాలకుడిగ నువ్వు పాపం మూటగట్టుకున్నవు. రాష్ట్రానికి ఎక్కడ లత్తగొడుతదో అని ప్రజలు భయపడుతున్నరు. రైతులకు తీరని ద్రోహం చేసినవ్, దేవుళ్లకు తీవ్రమైన అపచారం చేసినవ్. దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి మాట తప్పిన పాపం ఊరికే పోదు అది రాష్ట్రానికి చుట్టుకుంటుంది. ఊర్లల్ల అదే భయ పడుతున్నారు. దేవుళ్ళ మీద నిజమైన భక్తీ ఉన్న ప్రతి వ్యక్తీ నువ్వు చేసిన పాపం చూసి భయ పడుతున్నాడు. నువ్వా ప్రాయశ్చిత్తం చేసుకోవు. నీ పాపం ప్రజలకు శాపం కావద్దని నేను తీర్థ యాత్రకు సీఎం ఇలా మాట్లడచ్చునా. మేము ఇంతకంటే ఎక్కువ మాట్లాడతాం. ప్రశ్నిస్తే చావాలని మాట్లాడుతున్నారు. నీ గాడ్ ఫాదర్స్ కి భయపడలేదు. నీ తాటాకు చప్పుళ్లకు బయపడం మిస్టర్ రేవంత్ రెడ్డి. రుణమాఫీ విషయంలో మాట తప్పావ్ ఫెయిల్ అయ్యావు. రుణమాఫీ రైతులందరికి చేసే దాకా, రైతు భరోసా ఇచ్చేదాకా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, రేవంత్ రెడ్డిని వదిలిపెట్టేది లేదు. బీఆర్ఎస్ పక్షాన పోరాటం చేస్తాం. మరో రైతాంగ ఉద్యమానికి శ్రీకారం చుడతాం. పార్టీ తరుపున త్వరలో కార్యాచరణ ప్రకటిస్తాం. రైతుల తరుపున పోరాటం చేస్తమని అన్నారు.
సిద్దిపేట ఆఫీస్ పై కాంగ్రెస్ దాడి గురించి మాట్లాడుతూ పాక్షికంగా జరిగిన రుణమాఫీ మా పోరాటం వల్లే. మేము చేసిన సవాల్ వల్లే. రైతుల తరుపున రుణమాఫీ చెయ్యాలని ప్రశ్నిస్తే గుండాలతో దాడులకు పురమాయించారు. ఇలా దాడులు చేస్తే పెట్టుబడులు వస్తాయా. మెరికా పోయింది పెట్టుబడులకా లేక, దాడుల గురించి నేర్చుకోడానికా. ప్రజలు గమనిస్తున్నారు. దాడులు కొత్తకాదు. దాడులకు బయపడం రైతుల తరుపున పోరాటం చేస్తంపదేళ్లు అధికారంలో ఉన్నాము. ఇలా ఎప్పుడూ దాడులకు పాల్పడలేదు. దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇలాంటివి జరిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

## రైతు రుణమాఫీపై కాంగ్రెస్, బీఆర్ఎస్ ఫ్లెక్సీ వార్

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. రైతు రుణమాఫీ పేరుతో అన్నదాతలను మోసం చేశారని మండిపడ్డారు. పూర్తి స్థాయిలో అర్హత కలిగిన రైతులకు రుణ మాఫీ జరగలేదని హరీశ్ విమర్శించారు. మె?త్తం మూడు విడతల్లో రూ.31 వేల కోట్లు మాఫీ చేశామని ప్రభుత్వం చెబుతోందని.. కానీ రైతు రుణమాఫీకి రూ.17 వేల కోట్లు మాత్రమే కేటాయించారని ఆరోపించారు. రూ. 14 వేల కోట్ల నిధులకు కోత పెట్టారని మండిపడ్డారు. రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని దుయ్యబట్టారు.రైతు రుణమాఫీపై కాంగ్రెస్ మె?దట్నుంచి అసత్యాలే చెబుతోందని హరీష్ విమర్శించారు. తొలుత డిసెంబర్ 9 నాడే మాఫీ చేస్తామని చెప్పారని.. ఆ తర్వాత మాట మార్చి ఆగస్ట్ 15 లోపు అని చెప్పారని.. తీరా ఇప్పుడు చూస్తే పూర్తిగా రుణమాఫీ చేయకుండా అబద్దాలు ప్రచారం చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తన అబద్ధపు ప్రచారాలతో రైతులను నిట్టనిలువులా ముంచారని ఫైరయ్యారు. ఏ ఊరుకైనా వెళ్లి రుణమాఫీ జరిగిందా? అనే అంశంపై చర్చ పెడదామని.. అందుకు సీఎం రేవంత్ సిద్ధమా ? అని సవాల్ అన్నారు. చర్చకు తాము రెడీగా ఉన్నామని.. రుణమాఫీ సంపూర్ణంగా అయ్యిందంటే తాను దేనికైనా సిద్ధమని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడకు చర్చకు రమ్మంటే అక్కడికి చర్చకు వచ్చేందుకు తాము సిద్ధమన్నారు.

**సిద్దిపేటలో హైటెన్షన్.. రైతు రుణమాఫీపై కాంగ్రెస్, బీఆర్ఎస్ ఫ్లెక్సీ వార్**

మె?త్తం 47 లక్షల మంది రైతులకు రుణమాఫీ కావాల్సింది ఉంటే.. కేవలం 22 లక్షల మంది రైతులకే రుణమాఫీ వర్తింపజేశారన్నారు. మరో 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయకుండా ఎగనామం పెట్టారని హరీష్ తీవ్ర ఆరోపణలు చేశారు. పంచపాండవుల కథలా కాంగ్రెస్ రుణమాఫీ ఉందని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తొండి చేయటంలో తోపు అని.. బూతులు తిట్టడంలో టాప్ అని ఎద్దేవా చేశారు. ఈ రెండు విషయాల్లో ఆయన్ను కొట్టేవారే లేరని అన్నారు. తొండి చేసుకుంటూ.. మె?ండిగా మాట్లాడుతూ తెలంగాణ రైతులకను రేవంత్ మోసం చేశారని హరీష్ ఫైరయ్యారు.

## సారీ పల్లవి.... కాపాడుకోలేకపోయాం



**హైదరాబాద్ :** తన కళ్ల ముందే తల్లిదండ్రులపై దాడి జరుగుతుంటే తట్టుకోలేక 14 ఏళ్ల కూతురు ప్రాణాలు విడిచిన హృదయవిదారక ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. “నిజంగా హృదయవిదారకమే..! గూండాలు ఇంట్లోకి ప్రవేశించి ఆమె తండ్రి సోమయ్యపై దాడి చేయడంతో 14 ఏళ్ల పల్లవి గుండె ఆగిపోయింది. ఆమె సహాయం కోసం విలపించింది. తన తండ్రిపై దాడిని చూసి తట్టుకోలేక బాధతో పల్లవి కుప్పకూలిపోయింది. భయంతో తన ప్రాణాలే కోల్పోయింది. కూతురిని ప్రేమించే ఒక తండ్రిగా.. తండ్రే హృదయంగా భావించే ఒక అమ్మాయిని రక్షించడంలో విఫలమైనం దుకు నాకు బాధగా ఉంది..! ఆ అమ్మాయి కుటుంబానికి, ముఖ్యంగా తండ్రికి నా ప్రగాఢ సానుభూతి.ప్రభుత్వానికి ఇదే మరో పెద్ద మచ్చ. తెలంగాణలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని చెప్పేందుకు ఈ హృదయవిదారక ఘటన ఒక ఉదాహరణ. క్షమించు పల్లవి.. మేం నిన్ను కాపాడుకోలేకపోయాం.” అంటూ ట్విట్టర్ వేదికగా తన ఆవేదన వ్యక్తం చేశారు కేటీఆర్.సూర్యాపేట జిల్లా నాగారం మండలంలోని.. డి.కొత్తపల్లికి చెందిన కాసం సోమయ్య కుమార్తె పల్లవి (14). కొంతకాలంగా పల్లవి అనారోగ్యానికి గురికాగా.. ఆమెకు ఇటీవలే ఆపరేషన్ చేపించారు. అప్పటి నుంచి మంచానికే పరిమితమైంది. అయితే.. సోమయ్యకు అదే గ్రామానికి చెందిన కాసం కాశిలింగంకు మధ్య భూతగాదాల నేపథ్యంలో.. సూర్యాపేటకు షిఫ్ట్ అయిన సోమయ్య కుటుంబం.. మళ్లీ కొత్తపల్లికి వచ్చి ఉంటున్నారు.శ్రావణ మాసం నేపథ్యంలో ఆగస్టు 15న గ్రామంలో బోనాల పండుగ జరగ్గా.. కడారి సైదులు, కాసం కాశిలింగం, కడారి సోమయ్య కలిసి మద్యం తాగారు. మద్యం తాగుతున్న సమయంలో పాత కక్షలు చర్చకు రావటంతో.. మరోసారి ఘర్షణ తలెత్తింది. ఈ క్రమంలోనే.. సోమయ్య, అతని భార్య మంజులపై కర్రలతో విచక్షణారహితంగా దాడి చేశారు.

**ట్విట్టర్‌లో క్షమాపణ చెప్తే సరిపోదు..**
**కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ ఆగ్రహం**

తన కళ్లముందే.. తల్లిదండ్రులపై దాడి జరగటం చూసి తీవ్ర భయాందోళనకు గురైన పల్లవి.. కుప్పకూలిపోయి ప్రాణాలు వదిలింది. సోమన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు

## హైదరాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ఘోర ప్రమాదం జరిగింది. హబ్సిగూడ వద్ద జరిగిన ప్రమాదం చూస్తే గుండ తరక్కుపోతుంది. ఈ దుర్ఘటనలో పదోతరగతి చదువుతున్న విద్యార్థిని మృతి చెందింది. స్కూల్ విద్యార్థులతో వెళ్తున్న ఆటో ఒకటి సిగ్నల్ పడిందని ఆగి ఉంది. ముందు బస్ ఉందని దాన్ని వెనుకాల ఆటో ఆగిఉంది. ఇంతలో మృత్యువులా వచ్చిందో టిప్పర్. ఆగి ఉన్న ఆటోను వెనకాల నుంచి ఢీ కొట్టింది. బలంగా ఢీ కొట్టిన టిప్పర్ దాటికి ఆటో ఒక్కసారిగా బస్ కిందికి వెళ్లిపోయింది. ఈ దుర్ఘటనలో పదోతరగతి విద్యార్థి సాత్విక మృతి చెందింది. ఆ పాప తార్నాకలోని కిమితి కాలనీకి చెందిన విద్యార్థిని. ఆమె హబ్సిగూడలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో చదువుతోంది. ఈ ప్రమాదాన్ని చూసిన వారికి ఒళ్లు జలధరించడం ఖాయం. టిప్పర్ ఢీ కొట్టడంతోనే ముందు ఉన్న బస్ కిందికి ఆటో వెళ్లిపోయిందంటే అర్థంచేసుకోవచ్చు. ఆ టిప్పర్ ఎంత వేగంతో వస్తుందో. ప్రమాదంలో ఆటోలో ఇరుకున్న డ్రైవర్, విద్యార్థి సాత్వికను అతికష్టమ్మీద స్థానికులు బయటకు తీశారు. ఇద్దర్నీ ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలు పాలైన సాత్విక ఆసుపత్రిలోనే చికిత్స పొందుతూ చనిపోయింది. డ్రైవర్ పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్టు వైద్యులు చెబుతున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతీ ఒక్కరూ సామాజిక స్పృహ కలిగి ఉండాలి



జిల్లాలో 18 సంవత్సరాలు నిండి డ్రైవింగ్ వచ్చిన ప్రతి ఒక్కరికి లైసెన్స్ కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో జిల్లా ఎస్పీ చౌరవతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో లైసెన్స్ మేళ ఏర్పాటు చేసి రుద్రంగి, వీర్నపల్లి మండల పోలీస్ స్టేషన్ల పరిధిలోని యువతి యువకులకు అవగాహన కల్పించి, వారి నుండి దరఖాస్తులు స్వీకరించి, డ్రైవింగ్ లైసెన్సు కి సంబంధించిన ఆన్లైన్ పరీక్ష పై అవగాహన కల్పించి, పరీక్షలో ఆర్హత సాధించిన 72 మందికి ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో లర్నింగ్ లైసెన్స్ అందించి వారికి డ్రైవింగ్ టెస్ట్ పెట్టి అర్హత సాధించిన వారికి సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, రవాణా శాఖ అధికారులతో కలసి లైసెన్స్ లు పంపిణీ చేసిన విప్. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జిల్లా పోలీస్ శాఖ ఆద్వర్యంలో సామాజిక స్పృహతో మంచి కార్యక్రమానికి నాంది పలికారని, శాంతి భద్రతలతో పాటు అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతూ జిల్లా పోలీసులు విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. జిల్లా పోలీస్ శాఖ గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో శాంతి భద్రతలను కాపాడుతునే విన్నూత కార్యక్రమాలతో ప్రజలకు చేరువ అవుతున్నారని, పోలీస్ స్టేషన్లలో ఓపెన్ హౌస్ వట్టి కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. డ్రైవింగ్ వచ్చి అర్హులైన వారందరూ కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. ప్రమాదాలు జరిగిన సందర్భలలో మొదటగా అడిగేది లైసెన్స్ అని, ప్రమాదాలు జరిగిన సమయాల్లో లైసెన్స్ కలిగి ఉండటం వలన ప్రమాద భీమా లాంటివి వర్తిస్తాయన్నారు.

# బిజినెస్

## గూగుల్ స్టోరేజ్ ఫుల్ అయిందా..




ఆండ్రాయిడ్ ఫోన్లు, కంప్యూటర్లు వాడే వారందరికీ గూగుల్ స్టోరేజీ గురించి స్పెషల్ గా చెప్పాల్సిన అసవరం లేదు.. గూగుల్ సర్వీసులు వినియోగించేవారం దరికీ 15జీబీ కాంప్లిమెంటరీ డేటాను గూగుల్ అందజేస్తుంది. గూగుల్ డ్రైవ్, జీమెయిల్, గూగుల్ ఫొటోస్ లాంటి సర్వీసులన్నింటికీ ఈ స్టోరేజీనే ఆధారంగా ఉంటుంది. దీంతో చాలా మందికి ఈ స్టోరేజీ ఫుల్ చూపిస్తుంది. ఒకవేళ అదనపు స్టోరేజీ కావాలంటే గూగుల్ వన్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సిన పరస్థితి ఏర్పాడుతుంది. నెలకు లేదా ఏడాదికి సబ్‌స్క్రిప్షన్ ఫీజు చెల్లించాల్సి ఉండనుంది. కానీ, కొన్ని టిప్స్ పాటించడం వల్ల మరి కొంత కాలం పాటు ఎలాంటి డబ్బులూ చెల్లించకుండానే మీ గూగుల్ స్టోరేజీని నిర్వహించుకొవచ్చు. అయితే, గూగుల్ స్టోరేజీని క్లీనప్ చేయడానికి గూగుల్ డ్రైవ్, గూగుల్ ఫొటోస్, జీమెయిల్ లాంటి సర్వీసుల్లో ఉన్న అనవసరమైన డేటాను రిమూవ్ చేయాలి.. ఇందుకోసం కొన్ని ఫైల్స్ డిలీట్ చేయాలి.. ఈ పని త్వరగా, సులువుగా పూర్తి కావాలంటే మొబైల్ ఫోన్ కంటే కూడా డెస్క్‌టాప్/ ల్యాప్‌టాప్ వాడటం మంచిది అన్నారు. ఇందుకోసం ముందుగా గూగుల్ వన్ స్టోరేజీ మేనేజర్‌కి వెళితే దేనికంత స్టోరేజీ అవుతోందో మనకు చూపిస్తుంది. ఏయే సర్వీసుల్లో పెద్ద పెద్ద ఫైల్స్ ఉన్నాయో రివ్యూ చేసుకోవచ్చు.. దాని ఆధారంగా ఆయా సర్వీసులపై క్లిక్ చేస్తే డిలీట్ చేసే ఫైల్స్ కనిపిస్తాయి. వాటిని ఈజీగా డిలీట్ చేయొచ్చు అన్నమాట. అలాగే, మనం నిత్యం ఎన్నో వెబ్‌సైట్లను ఓపెన్ చేస్తుంటాం.. అవి ఎప్పటికప్పుడు ప్రమోషనల్ మెయిల్స్ పంపిస్తాయి.. దీంతో మన జీమెయిల్ ఇన్‌బాక్స్ నిండిపోతుంది.. ఇలాంటి మెయిల్స్‌ను తొలగించడంతో స్పేస్‌ను ఏర్పడుతుంది.

## 'రియల్టీ' పీఈ పెట్టుబడులు అదుర్స్



హైదరాబాద్‌తో సహా దేశంలోని ఆరు ప్రధాన నగరాల్లో స్థిరాస్తి (రియల్టీ) రంగం కళకళలాడుతోంది. ఈ ఏడాది జనవరి–జూన్ మధ్య కాలంలో ప్రైవేట్ ఈక్విటీ (పీఈ) సంస్థలు ఈ ఆరు ప్రధాన నగరాల్లోని కార్యాలయ, నివాస గృహ ప్రాజెక్టుల్లో 390 కోట్ల డాలర్ల (సుమారు రూ.32,736 కోట్లు) పెట్టుబడులు పెట్టాయి. గత ఏడాది (2023) మొత్తానికి చేసిన పెట్టుబడుల్లో ఇది 70 శాతానికి సమానమని రియల్టీ కన్సల్టెన్సీ సంస్థ 'కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్' ఒక నివేదికలో తెలిపింది. ఇందులో 63.33 కోట్ల డాలర్ల అత్యధిక పీఈ పెట్టుబడులను ఢిల్లీ–ఎన్‌సీఆర్ ప్రాంతం ఆకర్షించింది. ఈ ప్రాంతంలో కార్యాలయాల స్పేస్‌తో పాటు హై ఎండ్ లగ్జరీ ఇళ్లకూ మంచి డిమాండ్ ఉందని పేర్కొంది. ఢిల్లీ–ఎన్‌సీఆర్ ప్రాంతం తర్వాత 50.95 కోట్ల డాలర్ల పీఈ పెట్టుబడులతో ఐటీ సిటీ బెంగళూరు రెండో స్థానం ఆక్రమించింది. పీఈ పెట్టుబడులను ఆకర్షించడంలో బెంగళూరు తర్వాత హైదరాబాద్ మహానగరం మూడో స్థానంలో నిలిచింది. ఈ కాలంలో నగరంలోని కార్యాలయాలు, నివాస గృహాల ప్రాజెక్టులు 31.99 కోట్ల డాలర్ల (రూ.2,685 కోట్లు) పీఈ పెట్టుబడులు ఆకర్షించాయి. హైదరాబాద్ తర్వాత చెన్నై (23.47 కోట్ల డాలర్లు), పుణె (15.17 కోట్ల డాలర్లు), ముంబై (14.7 కోట్ల డాలర్లు) నగరాలు పీఈ పెట్టుబడులు ఆకర్షించడంలో ముందున్నాయని కుష్‌మన్ తెలిపింది.

### సెబీ చైర్ పర్సన్ మాధాబీ పురీ బుచ్

# నిబంధన ఉల్లంఘన నిజమే!


దేశీయ స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ 'సెబీ' చైర్‌పర్సన్ మాధాబీ పురీ బుచ్ నిబంధనలను ఉల్లంఘించినట్లు తెలుస్తున్నది. 2017లో సెబీ హోల్ టైం సభ్యురాలిగా చేరినప్పటి నుంచి 2022లో సెబీ చైర్‌పర్సన్‌గా నియమితులైన తర్వాత గత ఏడేండ్లుగా మాధాబీ పురీ బుచ్.. రెగ్యులేటరీ నిబంధనలను ఉల్లంఘించారని అధికార పత్రాల్లో సమాచారం వెల్లడిస్తోంది. భారత కుబేరుడు గౌతం అదానీ ఆధ్వర్యంలో అదానీ గ్రూప్ సంస్థల్లో పెట్టుబడులు, అవకతవకలపై యూఎస్ షార్ట్ సెల్లింగ్ కంపెనీ హిండెన్ బర్గ్ రీసెర్చ్ చేసిన ఆరోపణలపై సెబీ దర్యాప్తు చేసింది. ఈ విషయంలో మాధాబీ పురీ బుచ్ 'పరస్పర విరుద్ధ ప్రయోజనాలు' నిబంధనను ఉల్లంఘించినట్లు ఆ సాక్ష్యాధారాలు చెబుతున్నాయి. ఆఫ్ షోర్ కంపెనీల ద్వారా అదానీ గ్రూప్ కంపెనీల షేర్ల విలువ కృత్రిమంగా పెంచుతున్నారని, ఆస్తులకు మించిన రుణాలు



తీసుకున్నారని హిండెన్ బర్గ్ ఆరోపించింది. దీంతో గతేడాది జనవరి నుంచి ఫిబ్రవరి వరకూ అదానీ గ్రూప్ సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ నష్టపోయినా ఇప్పుడిప్పుడే రికవరీ సాధిస్తున్నది. అదానీ గ్రూప్ లావాదేవీలపై దర్యాప్తు నిర్వహించింది. ఆరోపణలకు ఆధారాలు చూపాలంటూ హిండెన్ బర్గ్ రీసెర్చ్ సంస్థకు సెబీ నోటీసులు జారీ చేసింది. దీనికి ప్రతిగా విదేశాల్లోని అదానీ అనుబంధ సంస్థల్లో సెబీ చైర్‌పర్సన్ మాధాబీ పురీ బుచ్, ఆమె భర్త ధావల్ బుచ్ పెట్టుబడులు పెట్టారని హిండెన్ బర్గ్ ఆరోపించింది. దీనిపై ఈ నెల 11న ప్రకటన చేసిన మాధాబీ పురీ బుచ్ దంపతులు.. హిండెన్ బర్గ్ తమ వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నదని ఆరోపించారు. తాము పరస్పర విరుద్ధ ప్రయోజనాలకు పాల్పడటం లేదని పేర్కొన్నారు. సింగపూర్ కేంద్రంగా పని చేస్తున్న అగోరా పార్ట్‌నర్స్, భారత్ కేంద్రంగా పని చేస్తున్న అగోరా అడ్వైజరీ సంస్థలను మాధాబీ పురీ బుచ్ దంపతులు నిర్వహిస్తున్నారని హిండెన్ బర్గ్ ఆరోపించింది. సెబీలో హోల్ టైం మెంబర్ గా 2017లో చేరిన మాధాబీ పురీ బుచ్.. 2022లో సంస్థ చైర్ పర్సన్ గా బాధ్యతలు చేపట్టారు.

### బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రపై

# ఆర్‌బీఐ జరిమానా




కేవైసీ (మీ ఖాతాదారు గురించి తెలుసుకో) సహా పలు నిబంధనలను పాటించడంలో విఫలమైనందుకు గాను బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర(బీఓఎం)కు రూ.1.27 కోట్ల జరిమానా విధించినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వెల్లడించింది. లోన్ సిస్టమ్ ఫర్ డెలివరీ ఆఫ్ బ్యాంక్ క్రెడిట్, సైబర్ సెక్యూరిటీ ఫ్రేమ్‌వర్క్ ఇన్ బ్యాంక్స్‌కు సంబంధించి కొన్ని నిబంధనలను కూడా బీఓఎం ఉల్లంఘించిందని ఆగస్టు 8న విడుదల చేసిన ఆదేశాల్లో ఆర్‌బీఐ పేర్కొంది. అలాగే కేవైసీ, ఎన్‌బీఎఫ్ సీకి సంబంధించి కొన్ని రకాల నిబంధనలు ఉల్లంఘిం చిన కారణంతో హిందుజా లేలాండ్ ఫైనాన్స్‌కు రూ.4.90 లక్షలు, పూనావాలా ఫిన్‌కార్ప్ సంస్థకు రూ.10 లక్షల జరిమానాను ఆర్‌బీఐ విధించింది. నోటీసులపై ఈ సంస్థలు ఇచ్చిన వివరణను పరిశీలించాక.. నిబంధనలను ఉల్లంఘించినట్లు తేల్చి పై జరిమానాలను విధించినట్లు ఆర్‌బీఐ తెలిపింది. పీర్ టు పీర్ రుణ ప్లాట్‌ఫ్లామ్‌లకు నిబంధనలను ఆర్‌బీఐ కఠినం చేసింది. సవరించిన నిబంధనల ప్రకారం.. బోర్డు ఆమోదించిన విధానానికి అనుగుణంగా రుణ సంస్థలు, రుణ గ్రహీతల అర్హతలు సరిపోకుంటే రుణాలను మంజూరు చేయకూడదు. పీర్– టు పీర్ రుణాలు ఇవ్వడాన్ని ఒక పెట్టుబడి పథకంగా ఆ సంస్థలు ప్రచారం చేసుకోకూడదు. బీమా ఉత్పత్తులను కూడా ఇవి విక్రయించకూడదు.

## 21న ఓరియంట్ టెక్నాలజీస్ ఐపీఓ




ఓరియంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఐపీఓ ఆగస్టు 21 నుంచి ఆగస్టు 23 వరకు కొనసాగుతుందని ఆ కంపెనీ ప్రకటించింది. షేరు ధరల శ్రేణిని రూ.195– 206గా నిర్ణయించింది. గరిష్ఠ ధర వద్ద రూ.215 కోట్లు సమీకరించాలని నిర్ణయించుకుంది. రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం 72 (ఒక లాట్) షేర్లకు దరఖాస్తు చేసుకోవాలి. రూ.120 కోట్లు విలువ చేసే కొత్త షేర్లను కంపెనీ ఇష్యూ చేయనుంది. వీటితో పాటు ఆఫర్ ఫర్ సేల్ కింద రూ.95 కోట్లు విలువ చేసే 46 లక్షల ఈక్విటీ షేర్లను అందుబాటులో ఉంచనుంది. మొత్తం షేర్లలో క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్లకు 50 శాతం, రిటైల్ ఇన్వెస్టర్లకు 35 శాతం, నాన్ ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు 15 శాతం కేటాయించారు. తాజా ఇష్యూ ద్వారా వచ్చే మొత్తంలో రూ.79.65 కోట్ల నిధులను మూలధన వ్యయాల కోసం, రూ.10.35 కోట్లను నవీముంబయిలోని కార్యాలయ ప్రాంగణం కోసం, ఇతర మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించుకోనున్నట్లు కంపెనీ తెలిపింది. ఓరియంట్ టెక్నాలజీస్ లిమిటెడ్.. చాలా ఏళ్లుగా ఐటీ, క్లౌడ్, డేటా మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఉత్పత్తులను అందిస్తోంది. ఈ కంపెనీ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, హెల్త్‌కేర్ ఫార్మా రంగాల్లో క్లయింట్లను కలిగి ఉంది. కోల్ ఇండియా, జ్యోతి ల్యాబ్స్, ఏసీజీ, ఇంటెగ్రాన్, బ్లూచిప్, ట్రేడ్ బుల్స్ వంటి సంస్థలు ఈ కంపెనీ క్లెయింట్లుగా ఉన్నాయి. ఎలారా క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ ఏకైక బుక్ రన్నింగ్ లీడ్‌గా వ్యవహరిస్తోంది. ముంబయి, పుణె, అహ్మదాబాద్, దిల్లీ, బెంగళూరు, చెన్నై సహా అనేక నగరాల్లో ఈ కంపెనీ కార్యాలయాలు ఉన్నాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ రూ.602.89 కోట్ల ఆదాయాన్ని నివేదించింది.

# యూత్ ఒలింపిక్స్‌లో క్రికెట్.. భారత గడ్డపైనేనా?

ఒలింపిక్స్‌లో క్రికెట్ పునరాగమనానికి అడుగులు పడుతున్నాయ్. లాస్ ఏంజెలెస్ నగరంలో 2028లో జరుగబోయే విశ్వ క్రీడల్లో క్రికెట్ కూడా భాగం కానుంది. అదే విధంగా యూత్ ఒలింపిక్స్‌లో నూ ఈ ఆటను ప్రవేశపెట్టేందుకు అంతర్జాతీయ ఒలిపింక్స్ సంఘం ప్రయత్నిస్తోంది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సహకారంతో కలిసి క్రికెట్ పోటీలు నిర్వహించాలని భావిస్తున్నట్టు శనివారం ఐఓసీ తెలిపింది. ఒలింపిక్ సంఘం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్టు ఐసీసీ ఓ ప్రకటన విడుదల చేసింది. 'యూత్ ఒలింపిక్స్‌లో క్రికెట్ నిజంగా మంచి ఆలోచన. మేము ఆలోచించదగ్గది' అని ఐసీసీ జనరల్ మేనేజర్ విలియం గ్లెన్‌రైట్ వెల్లడించాడు. 2030లో యూత్ ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వనున్న భారత్ ఇప్పటికే క్రికెట్ ఉండాలని పట్టు పడుతున్న విషయం తెలిసిందే. యూత్ ఒలింపిక్స్ 2030కు భారత్‌లోని ముంబై నగరం ఆతిథ్యం ఇవ్వనుంది. నిరుడు అక్టోబర్‌లో ముంబై వేదికగా సాగిన ఐఓసీ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ 2030 యూత్ ఒలింపిక్స్, 2036




ఒలింపిక్స్ పోటీలను భారత్‌లో నిర్వహించేందుకు ఉత్సాహంగా ఉన్నామని అన్నాడు. ఇదే విషయాన్ని మోడీ 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎర్రకోట మీదుగా మరోసారి ప్రస్ఫుటించాడు.

# ధోనీ కోసం సీఎస్కే పట్టు




ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ ఎలా ఉండనుంది? అనే ప్రశ్న ఇప్పుడు అందరి మెదళ్లలో తిరుగుతోంది. ఫ్రాంచైజలకు ఎంతమంది ఆటగాళ్లను అట్టిపెట్టుకోవడానికి అనుమతిస్తారు? మహేంద్ర సింగ్ ధోనీ ఆడుతాడా? అని అభిమానులు ఉత్కంఠతో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఐపీఎల్ యాజమాన్యం పాత రిటెన్షన్ విధానాన్ని తీసుకురావాలనే ఆలోచనతో ఉన్నట్టు సమాచారం. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికి ఐపీఎల్ ఆడుతున్న క్రికెటర్లను ఐదేండ్ల పాటు రీటైన్ చేసుకొనే నియమాన్ని మళ్లీ తెరపైకి రానుందని విశ్వసనీయ వర్గాలు చెప్తున్నాయి. అదే జరిగితే.. చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఎంఎస్ ధోనీ మరో సీజన్ ఆడేందుకు ఏ అభ్యంతరం ఉండదు. భారత మాజీ సారథి అయిన ధోనీ 2021లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అప్పటి నుంచి పూర్తిగా ఐపీఎల్‌కే అంకితమయ్యాడు. ఐపీఎల్ పాత నిబంధన ప్రకారం ధోనీని 2026 వరకూ అట్టిపెట్టుకునే వీలుంది. అందుకని సీఎస్కే ఈ రూల్‌ను మళ్లీ తేవాలని బీసీసీఐ, ఐపీఎల్ యాజమాన్యాన్ని కోరుతోంది. దాంతో, బీసీసీఐ కూడా అందుకు సిద్దంగానే ఉన్నట్టు వినికిడి.

**వారసుడిని ప్రకటించి..**

ఐపీఎల్‌లో కింగ్ మేకర్‌గా పేరొందిన ధోనీ 16వ సీజన్‌లో సీఎస్కేను మరోసారి చాంపియన్‌గా నిలిపాడు. అందరూ ఊహించినట్టే 17వ సీజన్‌కు ముందు తాల పగ్గాలు వదిలేశాడు. తన వారసుడిగా రుతురాజ్ గైక్వాడ్‌ను ప్రకటించి వికెట్ కీపర్‌గా కొనసాగాడు. అయితే.. అతడు మరో సీజన్ ఆడడంపై సందేహాలు ఉన్నాయి. 41 ఏండ్ల వయసులోనూ ఫిట్‌గా ఉన్న ధోనీ 18వ సీజన్‌లో కొత్త అవతారంలో చెన్నైకి అండగా నిలిచే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# స్పోర్ట్స్

## ఊహించని ఓటమి..

### రాకెట్ విరగ్గొట్టిన ఒలింపిక్ హీరో



పారిస్ ఒలింపిక్ హీరో కార్లోస్ అల్కరాజ్‌కు షాక్ తగిలింది. టైటిల్ విజేతగా యూఎస్ ఓపెన్‌లో అడుగుపెట్టాలనుకున్న స్పెయిన్ కెరటానికి నిరాశే మిగిలింది. మూడో సీడ్ అయిన అల్కరాజ్ సిన్సినాటి ఓపెన్ 32వ రౌండ్‌లోనే అనూహ్యంగా ఓటమి పాలయ్యాడు. దాంతో, కోపాన్ని నిగ్రహించుకోలేక రాకెట్‌ను విరగ్గొట్టాడు. ఆ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఒలింపిక్స్‌లో రజతంతో మెరిసిన అల్కరాజ్ సిన్సినాటి ఓపెన్‌లో ఫేవరెట్‌గా బరిలోకి దిగాడు. అయితే.. శనివారం జరిగిన మ్యాచ్‌లో ఫ్రాన్స్‌కు చెందిన గేల్ మొన్ఫిల్స్ అతడికి గట్టి పోటీ ఇచ్చాడు. బలమైన షాట్లతో చెలరేగిన మొన్ఫిల్స్ వరుసగా ఆఖరి రెండు సెట్లు గెలిచాడు. ఓవైపు మ్యాచ్ చేజారుతున్న బాధ.. మరోవైపు కీలక సమయంలో బ్రేక్ పాయింట్ సాధించడంలో అల్కరాజ్ విఫలమయ్యాడు. దాంతో, కోపంతో ఊగిపోయిన అతడు రాకెట్‌ను గట్టిగా నేలకేసి కొట్టాడు. అంతే అది విరిగిపోయింది. ఈ మ్యాచ్‌లో అల్కరాజ్ తొలి సెట్ గెలుపొందినా 6–4, 6–7, 4–6తో ఇంటి దారి పట్టాడు. 'కెరీర్‌లో నేను ఆడిన చెత్త మ్యాచ్ ఇది. నేను చాలా బాగా సాధన చేస్తున్నా. చాలా బాగా ఆడుతున్నా. కానీ, మ్యాచ్ గెలవలేకపోయా. ఈ ఓటమిని మర్చిపోయి ఆత్మవిశ్వాసంతో యూఎస్ ఓపెన్ కోసం న్యూయార్క్‌కు వెళ్తాను' అని మ్యాచ్ అనంతరం అల్కరాజ్ అన్నాడు.



# ఇండియన్ స్పైగా దళపతి విజయ్..

## యాక్షన్ ప్యాక్డ్‌గా 'గోట్' మూవీ ట్రైలర్

తమిళ అగ్ర కథానాయకుడు దళపతి విజయ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' ఈ సినిమాకు వెంకట్ ప్రభు దర్శకత్వం వహిస్తుండగా.. ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం, కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను సెప్టెంబర్ 05న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. విడుదల తేదీకి ఇంకా 18 రోజులే ఉండడంతో వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రబృందం. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసిన మేకర్స్ తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తే.. విజయ్ ఇండియన్ సీక్రెట్ స్పై ఏజెంట్‌గా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. విజయ్ డ్యూయల్ రోల్‌లో నటించిన ఈ ట్రైలర్ ఫుల్ యాక్షన్ ప్యాక్డ్‌గా సాగింది. ఇక ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని కల్పతి ఎస్ అఘోరం నిర్మిస్తున్నాడు. మీనాక్షి చౌదరి, వైభవ్, ప్రేమి అమరెన్, యుగేంద్రన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# సుజీత్ సినిమా.. నాని తీపి కబురు




టాలీవుడ్లో ఎప్పటికప్పుడు ఎగ్జైటింగ్ మూవీస్ చేస్తూ.. సినిమా సినిమాకూ వైవిధ్యం చూపిస్తూ.. రేంజ్ పెంచుకుంటూ వెళ్తున్న నటుడు నేచురల్ స్టార్ నాని.గత ఏడాది 'దసరా' లాంటి ఊర మాస్ మూవీతో మెప్పించిన అతను.. ఆపై 'హాయ్ నాన్న' లాంటి క్లాస్ మూవీతోనూ ఆకట్టుకున్నాడు. ఇప్పుడతను 'సరిపోదా శనివారం' అనే క్లాస్, మాస్ మిక్స్ చేసిన సినిమాతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నాడు. నాని ఫ్యూచర్ ప్రాజెక్టుల విషయంలో మొన్నటిదాకా కొంచెం గందరగోళం నెలకొంది. క్లారిటీ మిస్ అయింది. 'బలగం' ఫేమ్ వేణుతో చేయాల్సిన సినిమా క్యాన్సిల్ కాగా.. 'ఓజీ' దర్శకుడు సుజీత్‌తో సినిమా ఉంటుందా లేదా అనే సందేహాలు నెలకొన్నాయి. అలాగే హిట్-3 సంగతేంటి.. 'దసరా' తర్వాత మళ్లీ శ్రీకాంత్ ఓదెలతో జట్టు కడతాడా లేదా అనే డౌట్లు కూడా వచ్చాయి.ఐతే ఇప్పుడు నాని లైనప్ మీద పూర్తి స్పష్టత వచ్చేసినట్లే కనిపిస్తోంది. శ్రీకాంత్ ఓదెలతోనే నాని తర్వాతి చిత్రం ఉండబోతోంది. దాంతో పాటుగా హిట్-3ని కూడా సమాంతరంగా పూర్తి చేయబోతున్నాడు నాని. వీటి గురించి సెప్టెంబరు తొలి వారంలో అధికారిక ప్రకటనలు వస్తాయి. అంతే కాక సుజీత్ దర్శకత్వంలో సినిమా ఉంటుందా లేదా అనే సందేహాలు కూడా నాని తెరదించేశాడు. సుజీత్‌తో సినిమాను కన్ఫమ్ చేయడమే కాక.. అభిమానులు ఎప్పట్నుంచో తనను చూడాలనుకుంటున్న పవర్ ఫుల్, ఫెరోషియస్, మాస్ అవతారంలో తనను సుజీత్ ప్రెజెంట్ చేయబోతున్నట్లు అతను చెప్పడం విశేషం.

# సిద్ధు బాయ్.. అంత ఎదిగిపోయాడు

ఒక స్టార్ హీరో సినిమాలో ఇంకో స్టార్ హీరో క్యామియో రోల్ చేయడం మామూలే. కొన్నిసార్లు ఆ హీరో రేంజి కంటే పెద్ద ఇమేజ్ ఉన్న హీరోనే క్యామియో పాత్రకు తీసుకుంటారు.అలాంటి పాత్రలు కొన్ని నిమిషాలు కనిపించినా ఇంపాక్ట్ వేరే లెవెల్లో ఉంటుంది. ప్రేక్షకులకు మంచి కిక్.. సినిమాకు మంచి బూస్ట్ ఇస్తాయి. ఐతే టాలీవుడ్ లేటెస్ట్ రిలీజ్ 'మిస్టర్ బచ్చన్'లో ఎవ్వరూ ఊహించని క్యామియో ఆశ్చర్యానికి గురి చేసింది. ఆ పాత్ర చేసింది యువ నటుడు సిద్ధు జొన్నలగడ్డ కావడం విశేషం. ఈ చిత్రంలో అతను ప్రత్యేక పాత్ర పోషించారని ఎవ్వరికీ తెలియదు. దాన్నొక సర్ప్రైజ్ లాగా దాచిపెట్టారు. కనీసం ఇందులో ఒక సర్ప్రైజ్ క్యామియో ఉందని కూడా టీం వేదికల మీద చెప్పలేదు. దీంతో నిజంగా ప్రేక్షకులు సినిమాలో సిద్ధును చూసి ఆశ్చర్యపోయారు. మన సినిమాల్లో హీరో కుటుంబం ఆపదలో ఉంటే.. ఇలాంటి క్యామియోతో మరో హీరో రంగప్రవేశం చేసి కాపాడ్డం కామనే. బ్రూస్ లీ, జైలర్.. ఇలా చాలా సినిమాల్లో ఇలాంటివి చూడొచ్చు. ఐతే మాస్ రాజా లాంటి పెద్ద స్టార్ సినిమాలో.. సిద్ధు క్యామియో చేశాడంటే తన రేంజ్ ఎంత పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ చిత్రాలతో అతడికి యూత్‌లో మాంచి ఫాలోయింగ్ వచ్చింది. దీన్ని హరీష్ శంకర్ క్యాష్ చేసుకునే ప్రయత్నం చేశాడు 'మిస్టర్ బచ్చన్'లో. ప్రి క్లైమాక్స్‌లో చిక్కుల్లో పడ్డ హీరో ఫ్యామిలీని సిద్ధునే రక్షిస్తాడు. తన ఎంట్రీతో థియేటర్లు దద్దరిల్లిపోయాయి. 'టిల్లు' స్టైల్ కొనసాగిస్తూ తనదైన శైలిలో పంచ్ డైలాగులు పేలుస్తూ సిద్ధు ఉన్న కొన్ని నిమిషాలు అలరించాడు. 'మిస్టర్ బచ్చన్' సినిమా అంచనాలకు తగ్గట్లు లేకపోయినా ఈ క్యామియో మాత్రం బాగానే ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.



# తన కష్టానికి ఎన్ని అవార్డులైనా తక్కువే..



విలక్షణ నటుడు.. ఈ మాట వినగానే అందరికీ కమల్ హాసన్ గుర్తుకొచ్చేవారు. సినిమాకు సినిమాకు పాత్ర పరంగా, లుక్ పరంగా వైవిధ్యం చూపించడంలో ఆయన్ని మించిన వారు లేరనే అభిప్రాయం ఉండేది.ఒకే సినిమాల్లో రకరకాల గెటప్పుల్లో.. గుర్తుపట్టలేని విధంగా కనిపించి ఆశ్చర్యపరిచేవారు కమల్.ఐతే తర్వాతి తరంలో కమల్‌ను మ్యాచ్ చేయగల వైవిధ్యమైన హీరో అంటే విక్రమ్ అనే చెప్పాలి. తన ప్రతిభ గురించి.. డెడికేషన్ గురించి ఎంత చెప్పినా తక్కువే. పాత్ర కోసం అతను ఏం చేయడానికైనా సిద్ధం.'సేతు' అనే సినిమాలో నల్లగా, బలహీనంగా కనిపించడం కోసం గంటల తరబడి ఎండలో నిలబడ్డం, తిండి మానేయడం తనకే చెల్లింది. స్టార్ ఇమేజ్ సంపాదించాక కూడా అతడి తపన పెరిగిందే తప్ప తగ్గలేదు. పితామగన్ (శివపుత్రుడు), అన్నియన్ (అపరిచిడుతు), ఐ లాంటి సినిమాల విక్రమ్ ఎంత శ్రమించాడో అందరికీ తెలిసిందే. కేవలం మేకప్‌తో మేనేజ్ చేయడం కాకుండా ఒళ్ళు హూనం చేసుకుని పాత్ర కోసం లుక్ మార్చుకోవడం విక్రమ్‌కే చెల్లు. ఇప్పుడు విక్రమ్ 'తంగలాన్' అనే సినిమాతో పలకరించాడు. ఇన్నాళ్లూ చేసిన పాత్రలన్నీ ఒకెత్తు.. ఇదొక ఎత్తు అనేలా ఉంది తంగలాన్ క్యారెక్టర్. ఇందులో విక్రమ్ లుక్ గురించి.. నటన గురించి ఎంత చెప్పినా తక్కువే. సినిమా మొదలైన కొన్ని నిమిషాలకే మనం చూస్తున్నది విక్రమ్ అనే నటుడిని అని మరిచిపోతాం. తంగలాన్ అనే పాత్రతో కనెక్ట్ అయిపోతాం. అంతగా ఆ పాత్రలో ఒదిగిపోయాడు

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918